గురువారం 25 జూలై 2024 https://www.telugudesam.org



# చైతన్యరథం



'ల్యాండ్' చట్టం రద్దు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

## మద్యం దోపిడీపై సీఐడీ విచారణ

సభలో ప్రకటించిన సీఎం చంద్రబాబు



## వేగవంతమైన ప్రభావాత్మక పాలనకు శ్రీకారం



### భూముల దోపిడీకి తెచ్చిన నల్ల చట్టం

### ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికివందనం






## కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత గుర్తింపు

- గత ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారు
- పార్టీకోసం ప్రాణాలొడ్డి పోరాడారు



### టీడీపీ హయాంలో భారీ కుంభకోణం

### జగన్ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

### చేనేతకు పూర్వ వైభవం

### 'మద్యం' దోషులను కఠినంగా శిక్షించాలి



### జగన్‌రెడ్డి అండతో భూకబ్జాలు



### అన్ని కోణాల్లో దర్యాప్తు

### జగన్‌రెడ్డికి సొంత ఎమ్మెల్యేల ఝలక్

చైతన్యరథం

# మద్యం దోపిడీపై..

# సీఐడీ విచారణ

## సభలో ప్రకటించిన సీఎం చంద్రబాబు



- అవసరమైతే ఈడీ దర్యాప్తుకు సిఫార్సు చేస్తాం
- మద్యం పాలసీని మార్చడం వల్ల ప్రభుత్వానికి రూ.18,860.51 కోట్లు నష్టం
- మద్యం ఆదాయం మొత్తం వైసీపీ ఖాతాలోకే
- మద్య నిషేధం పేరుతో గెలిచి మాఫియాను పెంచి పోషించారు
- మద్యం తయారీ కంపెనీలను భయపెట్టి లాక్కున్నారు
- అక్రమాల కోసమే రైల్వేశాఖలో ఉన్న వాసుదేవరెడ్డిని తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టారు
- నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు
- ఎక్సైజ్ శాఖను త్వరలోనే ప్రక్షాళన చేస్తాం
- మద్యంపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసిన ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలను పూర్తి స్థాయిలో వెలికితీసేందుకు సీఐడీ విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఆన్‌లైన్ లావాదేవీలు లేకుండా కేవలం నగదు రూపంలో అమ్మకాలు సాగించినందున అవసరమైతే ఈడీ దర్యాప్తునకు కూడా సిఫార్సు చేస్తామని చెప్పారు. 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం మద్యం పాలసీని మార్చడం వల్ల ప్రభుత్వానికి రూ.18,860.51 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్ర ఆదాయానికి గండికొట్టినందున తప్పకుండా చర్యలు ఉంటాయన్నారు. నాసిరకం మద్యం సేవించి ఎంతమంది అనారోగ్యం పాలయ్యారో ఆరోగ్యశాఖ నుండి వివరాలు సేకరిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. శాసనసభలో బుధవారం ఎక్సైజ్ శాఖపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా సభలో చంద్రబాబు మాట్లాడుతూ...రాష్ట్ర ఆర్థికపరిస్థితి చాలా భయకరంగా ఉంది... ఇంకా లోతుల్లోకి వెళ్లి పరిశీలించాల్సి ఉందన్నారు. అస్తవ్యస్త ఆర్థిక పరిస్థితి వల్ల పూర్తిస్థాయి బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు. కేంద్రబడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. కేంద్రం ఇచ్చిన వెసులుబాటు తాత్కాలికం.

రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచుకోగలిగితేనే శాశ్వత వెసులుబాటు లభిస్తుంది. గత ఐదేళ్లు రాష్ట్రంలో ఏం జరిగింది. ఎంత నష్టం జరిగింది, కోలుకోలేని దెబ్బ ఏ విధంగా తగిలిందో వివరించడానికే శ్వేతపత్రాలు విడుదలచేస్తున్నాం. పోలవరం, అమరావతి, విద్యుత్, సహజ వనరుల దోపిడీపై ఇప్పటికే శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలనే శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి సమతుల్యతతో సంపద సృష్టించాల్సి ఉంది. కానీ ఐదేళ్ల పాటు జరిగిన విధ్వంసంతో 25 ఏళ్లకు కూడా కోలుకోలేని దెబ్బ తగిలింది. పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్ల పాలన ఒక కేస్ స్టడీ. పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ కేస్ స్టడీగా ఉన్నారు. తక్షణ అవసరాల కోసం కొందరు తప్పులు చేస్తారు..కొంత మంది అత్యాశతో తప్పులు చేస్తారు. ఉన్మాదంతో మరికొంత మంది తప్పులు చేస్తారు...గత ఐదేళ్లు కేవలం ఉన్మాదంతో డబ్బు కోసం మాత్రమే తప్పులు చేశారు. ప్రజలు ఏమైనా పర్వాలేదు అన్న ఉద్దేశంతో వ్యవహరించారని చంద్రబాబు అన్నారు.

### నేరస్థులు రాజకీయాల్లో ఉంటే..

మద్యంపై విడుదల చేసిన శ్వేతపత్రాన్ని సభలో సభ్యులే కాదు... రాష్ట్ర ప్రజలు కూడా అవగాహన చేసుకోవాలి. ఒక వ్యక్తి ఇన్ని తప్పులు చేసి కూడా మళ్లీ ఎలా అడ్డగోలుగా మాట్లాడతారనే దానికి ఎక్సైజ్ శ్వేత పత్రం ఒక ఉదాహరణ. ఏ ముఖ్యమంత్రిగానీ, మంత్రిగానీ ఇలాంటి దుర్మార్గాలు చేయరు. మనకు ప్రజలు ఓట్లు వేశారంటే వారి ఆస్తులకు, భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని. మనం కూడా జరిగిన అన్యాయాన్ని విడమర్చి చెప్పకపోతే వారిలో కూడా అవగాహన రాదు. దీంతో మనం కూడా వారికి అన్యాయం చేసిన వాళ్లమవుతాం.

జగన్‌కు ఆ 40శాతం మంది కూడా ఓట్లు వేయడానికి కారణం ప్రజలు కాదు. వారిలో చైతన్యం తీసుకురాకపోవడంతోనే ఆ ఓట్లు పడ్డాయి. నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు సైతం నేరమయం అవుతాయి. నేరస్థుడే రాజకీయాలకు అధిపతి అయితే ఎలా ఉంటుందో చెప్పలేం. నేరస్థుడే పాలకుడు అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లు చూశాం. 7 శ్వేత పత్రాలు చదివితే రాష్ట్రానికి గత పాలకులు ఎంత ద్రోహం చేశారో తెలుస్తుంది. కేంద్ర బడ్జెట్‌లో మనకు కేటాయింపులు వచ్చినందుకు ఆనందించడంతో పాటు రాష్ట్రంలో జరిగిన దోపిడీని కూడా ప్రజలకు చెప్పి చైతన్యం తీసుకొస్తామని సీఎం చంద్రాబాబు అన్నారు.

### పాలసీలు మార్చి దోచేశారు

ఎన్నికల మేనిఫెస్టోలో మద్య నిషేధం చేస్తామని చెప్పారు. లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తామని చెప్పారు. ఫైవ్‌స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక 4,380 ఉన్న షాపులను కొత్త లో మురిపెంగా 2,934కు తగ్గించారు. తర్వాత ఏడాది 3,392కు పెంచారు. బార్‌లు 2019లో ఎన్ని ఉన్నాయో వాటినే కొనసాగించారు... తగ్గించలేదు. పేరుకు మద్య నిషేధం అని చెప్పి వ్యక్తిగత స్వార్థం కోసం ఏకంగా పాలసీనే మార్చారు. దీని ద్వారా నేరాలు, బ్లాక్ మార్కెటింగ్ పెరిగింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడారు. ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని, జీవన ప్రమాణాలు పెరుగుతాయని చెప్పారు. కొత్తగా తెచ్చిన మద్యం పాలసీ వల్ల 72 శాతం అమ్మకాలు పెరిగాయి. విచ్చలవిడిగా అమ్మకాలు పెంచారు. 60/90 మిల్లీ లీటర్లకు దేశంలో తయారయ్యే ఫారిన్ లిక్కర్ రూ.10 ఉంటే అధికారంలోకి రాగానే జీవో నంబర్ 128 తీసుకొచ్చి దాన్ని రూ.20 చేశారు. రూ.20ది రూ.40 కు, రూ.250ది రూ.480కు పెంచారు. మరుసటి రోజునే మళ్లీ జీవో నంబర్ 129 తెచ్చి ఉన్న ధరలు రెట్టింపు చేశారు. ఇది పిచ్చితనం కాకపోతే ఎవరన్నా చేస్తారా? ఏం చేసినా నడిచిపోతుందని ప్రవర్తించారు. వైసీపీ ప్రభుత్వ మద్యం పాలసీ కారణంగా కేసులు 321 శాతం, అరెస్టులు 466 శాతం, స్మగ్లింగ్ 2,012 శాతం పెరిగాయి. అక్రమంగా మద్యం తరలించే వాహనాల సీజ్ కూడా 636 శాతం పెరిగింది. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఒడిశాల నుండి మద్యం అక్రమంగా రాష్ట్రంలోకి తరలించారు. మళ్లీ 2020 సెప్టెంబర్‌లో 50/60/200/180 ఎమ్ఎల్ బాటిళ్ల ధరలను తగ్గించారు. సగటున మద్యం సేవించే వారి సంఖ్య 2019-2024 మధ్యన 5.55 నుండి 6.23 శాతానికి పెరిగింది. రేట్లు పెంచి లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తామని చెప్పినప్పటికీ భారీగా వినియోగం పెరిగిందని సీఎం వివరించారు.

### ప్రభుత్వానికి తగ్గిన ఆదాయం వైసీపీ ఖాతాలోకి

అక్రమ మద్యం రవాణా, గంజాయి, నాటు సారా నివారణ కోసం జీవో నెంబరు 41 ద్వారా సెబ్ వ్యవస్థను తీసుకొచ్చారు. కానీ గంజాయి సీజ్ 27 శాతం, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ 66 శాతం, కేసుల సంఖ్య 64 శాతం, అరెస్టులు 161 శాతం మేర పెరిగాయి. అంత నివారణ జరిగితే ఎందుకు కేసులు పెరుగుతాయి. బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ నుండి వాసుదేవరెడ్డిని దోపిడీ కోసం రాష్ట్రానికి తీసుకొచ్చారు. వీళ్లు తీసుకొచ్చిన మద్యం విధానం వల్ల తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల ఆదాయం పెరిగింది...ఏపీ ఆదాయం తగ్గింది. ఆ తగ్గిన ఆదాయమంతా గత పాలకుల జేబుల్లోకి చేరింది. మద్యం ఆదాయం ఏపీ, తెలంగాణ మధ్య 2014 నుండి 2019 వరకు 4,186 కోట్లు తేడా ఉండగా 2019 నుండి 2024 వరకు 4,276.15 కోట్లు తేడా ఉంది. తెలంగాణలో పాత పాలసీయే కొనసాగినా ఆదాయం పెరిగింది. 2018-19 మధ్య 40 నుండి 50 లక్షల కేసులు తెలంగాణ కంటే అధికంగా విక్రయించగా, 2023-24 మధ్య తెలంగాణ 15 లక్షల కేసులు ఏపీ కంటే అధికంగా విక్రయించింది. కర్నాటకలో 2018-19 మధ్య 200 లక్షల కేసులు మాత్రమే అధికంగా ఉంటే...2023-24 మధ్య ఆ తేడా 350 లక్షలకు పెరిగింది. లిక్కర్ సప్లై విధానాన్ని కూడా గత పాలకులు వాళ్ల చేతుల్లోకే తీసుకున్నారు. తయారు చేయడం, హోల్ సేల్, రిటైల్, దొంగ వ్యాపారం కూడా వాళ్లే చేశారు. బెదిరించి లిక్కర్ ఫ్యాక్టరీలను లాక్కున్నారు. దేశంలో దొరికే లిక్కర్ బ్రాండ్లు ఏపీలో లేకుండా చేశారు. 2014-19 మధ్య ఉన్న డిమాండ్ ను బట్టి బేవరేజ్ కార్పొరేషన్ సప్లై చేసింది...కానీ 2019-24 మధ్య వారికి నచ్చిన వాటినే షాపులకు సప్లై చేశారు. 2014-19 మధ్య 31 బ్రాండ్ల లిక్కర్ బాటిల్ ధర రూ.50 నుండి రూ.70 మధ్యనే ఉండేది. ఆ 31 బ్రాండ్లకు సంబంధించి 2,69,71,788 కేసులు విక్రయం జరిగితే...2019-24 మధ్య ఆ బ్రాండ్లన్నీ రద్దు చేసి కేవలం 2 బ్రాండ్లకు సంబంధినవి మాత్రమే విక్రయించారు. ఆదాన్, గ్రేసన్, లీలా, జేఆర్ అసోసియేట్స్, పీవీ స్పిరిట్స్ ఇలా పలు కంపెనీలు 2 వేల లక్షల లీటర్లు విక్రయించి రూ.20,356 కోట్లు ఆర్జించాయి. తక్కువ నాణ్యత గల లిక్కర్ ను సరఫరా చేశారు. దేశంలోనే టాప్ 5 బ్రాండ్స్ ఏపీలో 2023-24 మధ్య అమ్మకాలు లక్షల కేసుల స్థాయి నుండి 0.91కి స్థాయికి పడిపోయాయని సీఎం తెలిపారు.

### ఎక్కడా లేని బ్రాండ్లు తెచ్చారు

టాప్-3 బీర్లు 2018-19 మధ్య పాపులర్ గా ఉంటే...వాటిని కూడా పూర్తిగా తగ్గించేశారు. లోకల్ బ్రాండ్స్ విక్రయం 0 నుండి 12 లక్షలకు పెరిగింది. ఈ బ్రాండ్లన్నీ చూస్తే గతంలో ఎక్కడున్నాయో తెలీదు. బూమ్ క్లాసిక్ బీరు, బూమ్ సూపర్ స్ట్రాంగ్, బూమ్ సుపీరియర్ స్ట్రాంగ్ బీర్ అంటూ రకరకాల బీర్లు తీసుకొచ్చారు. 2019లో మల్టీ నేషన్ కంపెనీలకు ఇవ్వాల్సిన రూ.127 కోట్లు బకాయిలను 2023 వరకూ చెల్లించలేదు. అన్ని విధాలా వారిని వేధించారు. షాపుల్లో మద్యం కొనుగోలు చేస్తే బిల్ ఇవ్వలేదు..ఆన్ లైన్ విధానం లేదు. ఒక్కో మద్యం కేస్ సరఫరాకు అక్రమంగా రూ.200లు, బీర్ కేసుకు రూ.50లు వసూలు చేశారు. 2019-24 మధ్య ఐఎమ్ఎఫ్ఎల్ నుండి రూ.2,861 కోట్లు, బీర్ల నుండి రూ.252 కోట్లు.. మొత్తం రూ.3,113 కోట్లు అక్రమంగా వసూలు చేశారు. ఐదేళ్ల పాటు అమ్మిన మద్యానికి డిజిటల్ చెల్లింపుల్లో కాకుండా కేవలం నగదరు రూపంలో విక్రయించి రూ. 99,413.5 కోట్లు తీసుకున్నారు. డిజిటల్ చెల్లింపుల రూపంలో కేవలం రూ.615 కోట్లు మాత్రమే తీసుకున్నారు. ఈ రోజుల్లో తోపుడు బండ్ల వాళ్లు కూడా ఆన్ లైన్ పేమెంట్ తీసుకుంటుంటే ఇక్కడ మాత్రం అసలు ఆన్ లైన్ పేమెంటు అనేదే లేకుండా చేశారు. బిల్లు ఇవ్వండని అడిగిన వారిని అరెస్టులు చేశారని చంద్రబాబు తప్పుబట్టారు.

### మద్యం ఆదాయాన్ని చూపి అప్పులు

నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం మద్యానికి బానిసలై చనిపోయిన వారి సంఖ్య 2018తో పోల్చుకుంటే గత ఐదేళ్లలో 100 శాతం పెరిగింది. మానసికంగా, లైంగిక వేధింపులు 76.40 శాతం పెరిగాయి. 2019-24 మధ్య ఊపిరితిత్తులు పాడైనవారు 52 శాతం, కిడ్నీలు పాడైన వారు 54 శాతానికి పెరిగారు. ఒక్క గుంటూరు జనరల్ హాస్పిటల్ లోనే మద్యం, డ్రగ్స్‌కు బానిసైనవారై చేరిన వారి సంఖ్య 343 నుండి 4,913కు పెరిగింది. మద్యం ఆదాయాన్ని చూపి కూడా రూ.16,446.15 కోట్లు అప్పులు తీసుకొచ్చారు. కమీషన్ కింద రూ.166 కోట్లు చెల్లించారు.

పది ప్రభుత్వ సంస్థల విభాగాలకు సంబంధించిన రూ.250 కోట్లను మద్యంలో పెట్టుబడిగా పెట్టారు. మద్యం అమ్మకాలపై 25 ఏళ్లు, 10 ఏళ్ల పాటు కాలపరిమితితో అప్పులు తీసుకొచ్చారు. దేశ చరిత్రలో ఇదొక పెద్ద మోసం. రానున్న రోజుల్లో ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తాం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాసిరకం బ్రాండ్లన్నీ రూపుమాపుతాం. షాపులు, బార్ల పాలసీని కూడా కొత్తగా తీసుకురావాల్సి ఉంది. డిజిటల్ పేమెంట్లు కూడా తీసుకొస్తాం. తప్పులు చేసిన వారిని వదిలేస్తే దొంగలు తప్పించుకుంటారు. ఐదేళ్ల పాటు మంత్రుల శాఖల్లో జరిగిన తప్పిదాలు బయటకు తీయండి.. రాజకీయంగా వేధించే విధానం ఉండదు. లూటీ చేసి ఎదురుదాడి చేస్తే ఊరుకునేది లేదు. ప్రజాహితం కోసం మనం పని చేస్తున్నాం. తయారు చేసిన మద్యాన్ని డిస్టలరీలు రూ.16కు షాపులకు ఇస్తారు... దాన్ని రూ.200లకు అమ్మారు. రూ.180 ప్రభుత్వానికి రావాల్సి ఉండగా రాలేదు. ఆ మిగిలిన డబ్బంతా వారి జేబుల్లోకి వెళ్లింది. మద్యం విక్రయాలకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తీసుకుని వారికి అందించే జీతాలపైనా బిల్లులు ఎక్కువ వేశారు. ఎక్కడ చూసినా గంజాయి ఇష్టానుసారంగా విక్రయించారు. ఆ మత్తులో దాడుల కు తెగబడుతున్నారు. ఐదేళ్లో జరిగిన అక్రమాలు బయటపడతాయని ప్రభుత్వ కార్యాలయాలు తగలబెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

చైతన్యరథం

# భూముల దోపిడీకి తెచ్చిన నల్ల చట్టం

- రద్దు చేస్తామని హామీ ఇచ్చాం
- నేడు రద్దు చేస్తున్నాం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై చర్చలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ పాలకులు భూములు దోచుకునేందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకొచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కోసం ఉద్దేశించిన బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇది చాలా భయంకరమైన చట్టం అన్నారు. గత పాలకులు ఏమాత్రం ఆలోచించకుండా ఈ చట్టాన్ని తీసుకురావడం చాలా సమస్యలకు దారితీసిందన్నారు. దీనిపై న్యాయవాదులు ఎన్నో రోజులుగా లాయర్స్ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఎప్పుడూ లేనంతగా భూవివాదాలు పెరిగిపోయాయి. నా కుప్పం నియోజకవర్గంలోనే చూస్తే ఎప్పుడూ నాకొక్క కంప్లైంట్ కూడా రాలేదు. 40 ఏళ్ల నుంచి నేను అక్కడ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. ఈ ఐదేళ్లలో జరిగిన అవకతవకలతో ఆ నియోజకవర్గంలో ఎక్కువ ఫిర్యాదులు భూవివాదాల పైనే వచ్చాయి. ప్రైవేటు భూములను ఇష్టానుసారం 22 ఏ జాబితాలో చేర్చేయటం, దానిపై సెటిల్‌మెంట్ల పేరిట ఇష్టానుసారం దోచుకున్నారని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీ కూడా చాలా ప్రమాదం. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే మొత్తం రికార్డులు మార్చేయడం చాలా తేలిక. భూమి అనేది తరతరాలుగా వారసత్వ ప్రకారం వస్తుంది. అలాంటి భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆనవాయితీ. రాజముద్ర వేస్తాం అంటే ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తాం. అలాంటిది ముఖ్యమంత్రి ఫొటో వేసుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం అంటే ప్రజల సెంటిమెంట్స్‌తో ఆడుకోవడం. ఇది ఎక్కడా చూడలేదు. ఎవ్వరూ చేయలేదు . ఇటీవల భూసర్వే అని కూడా అన్నారు. ఈ భూసర్వే కూడా మొత్తం సెటిల్‌మెంట్ చేస్తామని చేసి డబ్బులు ఖర్చుపెట్టి ఎక్కడికక్కడ వివాదాలు పెంచారు కానీ ఎక్కడా వివాదాలు తగ్గించే పరిస్థితి లేదు. దానిపైన కూడా చాలా స్పష్టంగా చెప్పాను. సర్వేని ప్రస్తుతానికి నిలిపి వేశాం. క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాతనే భూ సర్వేపై నిరణయం తీసుకుంటామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ప్రైవేటు ఆస్తులు లాగేసుకునే అవకాశం

వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి వస్తుంది. భూవివాదంలో సివిల్ కోర్టుల జోక్యాన్ని ఈ చట్టం నిషేధిస్తోంది. అంటే సివిల్ కోర్టులకు అధికారం లేదు..ఎక్కడికి పోవాలి.. నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. ఎంతమంది హైకోర్టుకు వెళ్లగలరు? ఇంకోపక్క.. ఏ వ్యక్తినైనా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించు



కోవచ్చు. అంటే ఇప్పటికే మనం చూస్తున్నాం.. సాక్షిలో పనిచేసే వాళ్లందరినీ తీసుకొచ్చి ప్రభుత్వంలో పెట్టారు. రేపు కూడా వీళ్ల గుమస్తాలను మొత్తం తీసుకొచ్చి ఇక్కడ పెట్టేస్తారు. వాళ్ల గుమస్తాలను పెడితే మన జాతకాలు వాళ్లు రాస్తారు. ఎవరైనా సరే ఈ భూమి నాది అని పిటిషన్ పెడితే విషయం ల్యాండ్ ట్రిబ్యునల్‌కు వెళ్లిపోతుంది. అంటే ప్రభుత్వమే ప్రైవేట్ ఆస్తులను లాగేయడానికి ఈ చట్టం తెచ్చినట్లుగా భావించాల్సి వస్తోందని చంద్రబాబు అన్నారు.

### రాజ్యాంగ విరుద్ధం

ఈ చట్టంలో ఉండే సెక్షన్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి. ఇవే కాకుండా ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ జారీ చేసిన జీవో నెం. 512 రహస్యంగా దాచిపెట్టారు. మనం అడిగితే దానికి సమాధానం కూడా చెప్పలేదు. ఇది చాలా ప్రమాదకరమైన చట్టం. నేను.. మిత్రులు పవన్‌కళ్యాణ్ కూడా కొన్ని మీటింగుల్లో చాలా స్పష్టంగా హామీ ఇచ్చాం. మేము వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పాం. ప్రజలు కూడా ఈ చట్టం వల్ల ఒక విధమైన అభద్రతాభావానికి లోనయ్యారు. మళ్లీ ఈ దుర్మార్గమైన ప్రభుత్వం వస్తే మా ఆస్తులకు, మాకు రక్షణ ఉండదు అని భయపడ్డారు. ఇక్కడ నుంచి కొంత మంది అమెరికాకు వెళ్లారు.. వేరే దేశాలకు వెళ్లారు, వేరే రాష్ట్రాలకు వెళ్లారు.. వాళ్లకు భూములున్నాయి.. వాళ్లు కొన్నేళ్లపాటు రికార్డులు చెక్ చేసుకోకపోతే, వాటి రికార్డులు మారిస్తే తర్వాత ఆ భూమి ఆటోమెటిక్‌గా పరాధీనమవుతుంది. నోటీసులు కూడా ఇవ్వరట. ఇలాంటివి చాలా ఉన్నాయి. ఏదేమైనా మేము ఇచ్చిన హామీ ప్రకారం మొదటి ఐదు సంతకాల్లో ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ప్రతిపాదన కూడా పెట్టి బిల్లు పెట్టాం. మొదటి కేబినెట్‌లో దీన్ని ఆమోదించాం. మొదటి అసెంబ్లీలో ఈ చట్టాన్ని రద్దుచేయడానికి బిల్లు ప్రవేశపెట్టాం.ఇదీ మా చిత్తశుద్ధి అని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను. సభ్యులందరూ కూడా ఈ బిల్లును ఏకగ్రీవంగా బలపరిచి ఈ నల్ల చట్టానికి మంగళం పాడాలని కోరుతున్నా. ఈ ప్రభుత్వం ఏమాత్రం కూడా అజాగ్రత్తగా ఉండదు, ప్రజల ఆస్తులు కాపాడతాం, ప్రాణాలకు రక్షణగా ఉంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# చేనేతకు పూర్వ వైభవం

- ప్రతి చేనేత కార్మికుడికి పని కల్పిస్తాం
- కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి
- చేనేతను నిర్వీర్యం చేసిన జగన్
- ప్రతి జిల్లాలోనూ చేనేత ఎగ్జిబిషన్లు
- రాష్ట్ర బీసీ సంక్షేమ, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుతో చేనేత రంగానికి మరోసారి పూర్వ వైభవం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ప్రతి చేనేత కార్మికుడికి పని కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బుధవారం పలు చేనేత కార్మిక సంఘాల నాయకులు మంత్రి సవితను సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో ఆమె కార్యాలయంలో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో కలిసి ఆమె... హ్యాండ్‌లూమ్, పవర్ లూమ్ కార్మికుల డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి చేనేత కార్మికుడికీ పనికల్పించాలన్నదే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్.. చేనేత కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. యువగళం పాదయాత్రలో చేనేత కార్మికుల కష్టాలను ప్రత్యక్షంగా చూశారన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే చేనేతకు పెద్దపీట వేస్తానని ఆనాడే ఆయన హామీ ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబు కూడా చేనేత రంగానికి వెన్నుదన్నుగా నిలవాలని నిర్ణయించారన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో చేనేత రంగానికి మేలు చేసేలా ఎన్నో సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్... చేనేత రంగాన్ని నిర్వీర్యం చేశారని, దీనివల్ల ఎందరో చేనేత కార్మికులు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మిక సంఘాల డిమాండ్లను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. హ్యాండ్ లూమ్, పవర్ లూమ్ కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి స్పష్టంచేశారు.

### ఎగ్జిబిషన్లో పాల్గొనండి...

వచ్చే నెల ఏడో తేదీన విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారీ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో చేనేత కార్మికులు స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ స్టాళ్ల ఏర్పాటుకు ఎటువంటి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. స్టాళ్లు ఏర్పాటు చేసేవారికి ఉచిత భోజన సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన జిల్లాల్లోనూ నెలకోసారి చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాటిలో స్టాళ్లు ఏర్పాటు చేసి, కార్మికుల తమ వద్ద ఉన్న చీరలు, ఇతర వస్త్రాలను విక్రయించుకోవాలని సూచించారు. చేనేత కార్మికులు సొసైటీలుగా ఏర్పడడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వెల్లడించారు. ప్రభుత్వ పరంగా సొసైటీల నుంచి చీరలు, యూనిఫారాలు కొనుగోలుకు అవకాశం కలుగుతుందన్నారు. డీసీసీబీ నుంచి రుణాలు తీసుకునే సౌలభ్యం ఉందన్నారు. డిజిటల్ మార్కెటింగ్ ద్వారా చేనేత వస్త్రాల విక్రయానికి చేనేత కార్మికులకు శిక్షణ ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తోందన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ, చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. అంతకుముందు జాతీయ చేనేత ఐక్య వేదిక నాయకులు కూడా మంత్రి సవితను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. చేనేత రంగ సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, చేనేత, జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కమిషనర్ రేఖారాణి పాల్గొన్నారు.

### 'నరేగా' పెండింగ్ బిల్లులు విడుదల చేసిన ప్రభుత్వం

అమరావతి(చైతన్యరథం): ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2014-19 మధ్య పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను విడుదల చేసింది. నరేగా (ఉపాధి హామీ పథకం) పనులు చేసిన వారికి పెండింగ్ లో ఉన్న రూ.42 కోట్లను నేడు విడుదల చేసింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఈ మేరకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నిధులు విడుదల చేశారు. ఏపీలో 2014 నుంచి 2019 వరకు టీడీపీ అధికారంలో ఉండడం తెలిసిందే. అ తర్వాత వైసీపీ 2019 ఎన్నికల్లో నెగ్గి అధికారంలోకి వచ్చింది.

# అగ్ని ప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు

- కుట్రదారులెవరో తేల్చాలని సీఎం ఆదేశించారు
- 35 మంది అనుమానితులను విచారిస్తున్నాం
- త్వరలోనే అన్ని విషయాలు బయటికి వస్తాయి
- అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్

మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ వెల్లడించారు. సబ్ కలెక్టరేట్‌లో జరిగిన ఘటనలో 25అంశాలకు చెందిన రెవెన్యూ పత్రాలు దగ్ధమయ్యాయని తెలిపారు. పాక్షికంగా కాలిన 700పత్రాలను రికవరీ చేయగలిగామని చెప్పారు. నిపుణులను పిలిపించి సంఘటన స్థలం నుంచి నమూనాలు సేకరించామని ఎస్పీ విద్యాసాగర్ వివరించారు. నిపుణుల నివేదికలు వచ్చాక మరిన్ని ఆధారాలు బయటికి వస్తాయని అన్నారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఘటనలో అధికారులు, ఇతరుల పాత్రపైనా విచారణ జరుపుతున్నామని స్పష్టం చేశారు. కాగా, కార్యాలయంలో ఘటన జరగడానికి ముందే అక్కడ ఇంజిన్ ఆయిల్ ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఈ వ్యవహారంలో 35మంది అనుమానితులను గుర్తించి విచారిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనలో అసలు కుట్రదారులు ఎవరో తేల్చాలని సీఎం ఆదేశించారని, అనుమానితుల ఫోన్ కాల్ డేటా, సిగ్నల్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరి పాత్ర ఉందనేది ఇప్పటికిప్పుడు చెప్పలేమని అన్నారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ రికార్డుల పరిశీలన జరుగుతోందని చెప్పారు. త్వరలోనే అన్ని విషయాలు బయటికి వస్తాయని తెలిపారు.

### సీఐ, ఇద్దరు కానిస్టేబుళ్లపై చర్యలు

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ దస్త్రాల దహనం చేసిన ఘటనలో విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. గత మూడు రోజులుగా రెవెన్యూ, పోలీసు, సీఐడీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో కుట్రధారులుగా అనుమానిస్తున్న పలువురు రెవెన్యూ అధికారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మదనపల్లె ఆర్డీవోగా పనిచేసిన మురళి, ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌ను పోలీసులు.. సబ్ కలెక్టర్ కార్యాలయంలోనే వరుసగా మూడోరోజు కూడా విచారించారు.

బుధవారం ఉదయం అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగితే.. ఎవరు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు, సిబ్బంది వచ్చినప్పుడు కార్యాలయంలో ఎవరెవరు ఉన్నారనే దానిపై ఆరా తీశారు. ఈ ఘటనకు ప్రాథమిక విచారణలో బాధ్యులుగా తేలిన ముగ్గురు పోలీసులపై ఉన్నతాధికారులు వేటు వేశారు. మదనపల్లె వన్ టౌన్ సీఐ ఒలిబస్ ను వీఆర్ కు పంపుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలిచ్చారు. అగ్ని ప్రమాదం జరిగితే ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం ఇవ్వలేదనే ఆరోపణలతో సీఐను వీఆర్‌కు పంపారు. ఆయనతో పాటు నైట్ డ్యూటీలో ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లు హరిప్రసాద్, భాస్కర్‌ను సస్పెండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో.. జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఐడీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ ఘటనలో కుట్ర కోణాన్ని వెలికితీయడానికి అధికార బృందం చర్యలు చేపట్టింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు మాధవరెడ్డి ఈ ఘటనలో కీలక పాత్రధారిగా భావిస్తూ ఆయన కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

ముత్తుకూరు సర్పంచిపై కుల దూషణకు పాల్పడి

## సంతకాలు ఫోర్జరీ చేసినవారిపై చర్యలు

- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): సర్పంచులను నామ మాత్రం చేసిన గత పాలకులు, వారి అనుచరులు పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కచ్చితంగా తిరిగి పంచాయతీలను బలోపేతం చేస్తామని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, వైసీపీ నాయకులు తనను బెదిరించి, కులం పేరుతో దూషించి, తన సంతకం ఫోర్జరీ చేయడంపై నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు గ్రామ సర్పంచ్ బూదూరు లక్ష్మి.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి ఫిర్యాదు చేశారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలసి ముత్తుకూరు సర్పంచ్ తనకు ఎదురైనా ఇబ్బందులు, అవమానాలను వివరించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తనపై వైకాపా నాయకులు,ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కుల దూషణకి పాల్పడుతున్నారని, ఊరి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరిస్తునట్లు తెలిపారు.

దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మిపై వైసీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడి సంతకాలు ఫోర్జరీ చేసిన విషయంపై వెంటనే పూర్తి వివరాలు అందించాలని అధికారులను ఆదేశించానన్నారు. సంతకాల ఫోర్జరీపై విచారణ చేపడతాము. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన మహిళా సర్పంచ్ పట్ల కుల దూషణలకి పాల్పడ్డ వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని పవన్ చెప్పారు.

## అమరావతి రైల్వేస్టేషన్ అభివృద్ధికి నిధులు

- వేగంగా విజయవాడ రైల్వేస్టేషన్ అప్‌గ్రేడ్ పనులు
- లోక్‌సభలో కేశినేని ప్రశ్నకు రైల్వేమంత్రి సమాధానం



న్యూఢిల్లీ:లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వేలైన్ అంశాలను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. అమరావతిలో పెండింగ్ రైల్వేలైన్ల నిర్మాణం, నిధుల కేటాయింపు, వినియోగంపై ప్రశ్నించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద విజయవాడ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు చెప్పాలని కోరారు. దీనికి కేంద్ర రైల్వేమంత్రి అశ్విన్‌వైష్ణవ్ స్పందిస్తూ గత పది సంవత్సరాల్లో ఏపీ రైల్వే అభివృద్ధికి నిధులు ఇచ్చినట్లు తెలిపారు. 2023-2024 ఏడాదికి సంబంధించి రాష్ట్రానికి రూ.8,406 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. అమరావతి రైల్వేస్టేషన్ కోసం నిధులు కేటాయించినట్లు వివరించారు. అమరావతి రైల్వేస్టేషన్, విజయవాడ రైల్వేస్టేషన్‌లు అభివృద్ధి చేస్తామని కేశినేని ప్రశ్నకు సమాధానం చెప్పారు. విజయవాడ రైల్వేస్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయటానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఇప్పుడు జరుగుతున్న పనులు మరింత వేగంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రయాణీకుల రద్దీని దృష్టి పెట్టుకుని ఇబ్బందులు కలగకుండా పనులు జరిగేవిధంగా సైంటిఫిక్ సర్వే చేయిస్తున్నట్లు సమాధానమిచ్చారు.

చంద్రబాబు పట్టుదల, కేంద్రం ప్రోత్సాహంతో..

## అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు

- మంత్రి టీజీ భరత్ ఆశాభావం

అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనా విధానంతో రాష్ట్రాన్ని పారిశ్రామికాభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వరాల జల్లు కురిపించడం సానుకూల పరిణామమని చెప్పారు.

రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర అభివృద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు,సంస్కరణలు అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రానికి నిధులు కేటాయించడం సంతోషించదగ్గ విషయమని మంత్రి భరత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీకి పెరిగిన ప్రాధాన్యతే బడ్జెట్‌లో రాష్ట్రానికి అవసరమైన వనరులు పొందడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు వీలుగా విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక కారిడార్లోని కొప్పర్తి, హైదరాబాద్- బెంగళూరు పారిశ్రామిక కారిడార్లోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో నీరు, విద్యుత్తు, రైల్వే, రహదారి కల్పనలాంటి మౌలిక వసతులకు నిధులు అందించేందుకు బడ్జెట్‌లో హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంత్రి భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం

- మండలిలో స్పష్టం చేసిన మంత్రి లోకేష్
- విధివిధానాలు రూపొందిస్తున్నామని వెల్లడి



అమరావతి(చైతన్యరథం): ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ పథకంపై శాసనమండలిలో బుధవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. తల్లికి వందనం పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. పైగా ఈ పథకం ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఇస్తామని ఎన్నికల ప్రచారంలోనే చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. నిబంధనలు రూపొందించేందుకు కాస్త సమయం కావాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా రూపొందించడమే తమ లక్ష్యమన్నారు.

ఈ అంశంపై మంత్రులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. గతంలో వైసీపీ పాలనలో ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి... ఆ తర్వాత రూ.14 వేలు, అనంతరం రూ.13 వేలకు తగ్గించన్నారు. అర్హత నిబంధనలు కూడా గత ప్రభుత్వం మార్చిందన్నారు. ఇలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద ప్రతి ఒక్కరికి రూ.15 వేలు ఇస్తామన్నారు.

## భూములు దోచుకునేందుకు తెచ్చిన చట్టం ఇది



- అందుకే రద్దు చేస్తున్నాం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు సభలో ప్రవేశపెట్టిన మంత్రి అనగాని

అమరావతి(చైతన్యరథం): ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసే బిల్లును మంత్రి అనగాని సత్యప్రసాద్ బుధవారం శాసనసభలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భూమి అనేది రైతులకు తల్లిలాంటిదన్నారు. తల్లికి బిడ్డకు ఉన్న అనుబంధం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అది ఆస్తి కాదని అనుబంధమని అన్నారు. ఇలాంటి భూమిని చెరపట్టేందుకు ఓ నియంత తెచ్చిన చట్టమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని పేర్కొన్నారు. ప్రజల భూములను దోపిడీ చేసేందుకు తెచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. ఆ మేరకు చట్టాన్ని రద్దు చేసే బిల్లు సభలో ప్రవేశపెడుతున్నామన్నారు. జగన్ అప్పట్లో రెండు చట్టాలు అప్పట్లో తెచ్చారని.. ఒకటి సమగ్ర భూ సర్వే, రెండోది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని అన్నారు. జగన్ ప్రచార ఆర్భాటం, అధికార మదంతో సమగ్ర భూ సర్వేని ఇష్టానుసారం చేశారన్నారు. పాస్ పుస్తకాలు, హద్దురాళ్లపై గత సీఎం ఫోటోలు వేయించుకోవడం.. భూములను జగన్ దానం ఇచ్చినట్టుగా వ్యవహరించడం దారుణమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం భూముల రిజిస్ట్రేషన్ తరువాత యజమానులకు జిరాక్స్ పత్రాలు ఇస్తారని, ఆన్‌లైన్‌లో చూసుకోవాలంటున్నారని పేర్కొన్నారు. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా ప్రభుత్వ అధికారిని కాకుండా ప్రైవేటు వ్యక్తుల ఎవ్వరినైనా పెట్టుకునేట్టు చట్టంలో సెక్షన్‌ను రూపకల్పన చేశారని అనగాని తెలిపారు. అవసరమైతే చంచల్ గూడ జైలులో జగన్ రూమ్మేట్‌ను కూడా టైటిలింగ్ అధికారి స్థానంలో కుర్చోబెట్టొచ్చని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏదైనా వివాదం వస్తే టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి వద్దకు వెళ్లి సమస్యను పరిష్కారించుకోవాల్సి ఉంటుందన్నారు. వారసత్వ హక్కులను ఆయనే నిర్ణయిస్తారన్నారు. అక్కడా పరిష్కారం కాకుంటే నేరుగా హైకోర్టుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. సివిల్ కోర్టుల జోక్యానికి వీలు లేకుండా చట్టంలో సెక్షన్లు పొందుపరిచారన్నారు. హై కోర్టులకు వెళ్లటం చిన్న, సన్నకారు రైతులకు అసలు సాధ్యం కాదన్నారు. కింది స్థాయిలో న్యాయస్థానాల జోక్యానికి అవకాశం లేకుండా చేసి పేద రైతులకు అన్యాయం చేయాలని చూశారన్నారు. ఈ చట్టాన్ని అమలులోకి తెస్తూ 512 జీవోను రహస్యంగా తెచ్చారన్నారు. 2023, అక్టోబర్ 20న ఈ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. పేదవాడి భూమిని భక్షించేలా ఏపీ టైటలింగ్ యాక్ట్ ను రూపొందించారని అనగాని పేర్కొన్నారు. అందుకే ఈ చట్టాన్ని రద్దు చేయదానికి సభ ఆమోదం కోసం బిల్లు ప్రవేశపెడుతున్నామన్నారు.

## మత్స్యకారులకు ఉరేసిన జగన్‌రెడ్డి జీవో 217 రద్దు

- గత ప్రభుత్వం వారి పొట్టకొట్టేందుకే ఆ జీవో తెచ్చింది
- మత్స్యకార సొసైటీలను వైసీపీ కార్యకర్తలకు అప్పగించింది
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో భాగంగా మత్స్యకార సొసైటీలకు సంబంధించి పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారిలో మత్స్యకారులు ఒకరని, వారిని గత వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయాలతో ఇబ్బందులు పెట్టిందని తెలిపారు. సుదీర్ఘ తీరప్రాంతం ఉండటం మత్స్యకారులకు మంచి అవకాశమని వివరించారు. రాష్ట్రంలో 3325 చిన్న తరహా సాగునీటి చెరువులు, 23,920 గ్రామ పంచాయతీ చెరువులు, 118 రిజర్వాయర్లు ఉన్నాయని, ఎన్టీఆర్ వాటిని మత్స్యకార సొసైటీలకు ఇచ్చి వారి జీవన విధానం మెరుగు పరిచారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం జీవో 217 తెచ్చి మత్స్యకార సొసైటీల పరిధిలో ఉన్న చెరువులను ఆన్‌లైన్ టెండర్ల ద్వారా వైసీపీ కార్యకర్తలకు అప్పగించి మత్స్యకారుల పొట్ట కొట్టిందని వివరించారు. మత్స్యకారుల మెడకు ఉరితాడు వేసిన జగన్‌రెడ్డి తెచ్చిన జీవో 217ని రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని సమాధానమిచ్చారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి


చైతన్యరథం

## సంపాదకీయం

# తన తప్పులెరుగడా..!

[illegible]

## మాటకు మాట



**కూటమి ప్రభుత్వం విపక్ష నేతలను టార్గెట్ చేసి దాడులు చేస్తోంది: మాజీ సీఎం జగన్**



[illegible]

## ప్రతిపక్ష హోదాకు పాకులాట..

# అడుక్కుతినే ఆలోచనే!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

# కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత గుర్తింపు

- గత ఐదేళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారు
- పార్టీకోసం ప్రాణాలొడ్డి పోరాడారు
- కార్యకర్తలిచ్చిన ధైర్యంతోనే నిజం గెలవాలి యాత్ర చేశాను
- కుప్పం ప్రత్యేక మేనిఫెస్టో చంద్రబాబు తప్పకుండా అమలు చేస్తారు
- కుప్పం పట్టణ నేతలు, కార్యకర్తల సమావేశంలో భువనేశ్వరి ఉద్ఘాటన



కుప్పం(చైతన్యరథం): పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు టీడీపీలో గుర్తింపు ఉంటుందని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడి సతీమణి భువనేశ్వరి అన్నారు. గత ఐదేళ్లు టీడీపీ కార్యకర్తలు కుప్పంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్టీకోసం మీ జీవి తాలను త్యాగం చేశారన్నారు. కుప్పంలో స్థానిక టీడీపీ నాయకులతో బుధవారం భువనేశ్వరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు మాట్లా డుతూ 2019లో 10వేల మెజార్టీ వస్తే 2024 ఎన్నిక ల్లో కుప్పం పట్టణంలో 12వేలు మెజార్టీ వచ్చిందన్నా రు. మున్సిపాలిటీలోని 40 డివిజన్లలో మంచి మెజార్టీ వచ్చిన ఒక డివిజన్‌ను దత్తత తీసుకోవాలని కోరారు. వైసీపీ నాయకులు ఓటర్లను అనేక ప్రలోభాలకు గురి చేశారు. అయినా మేం కష్టపడి ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడాం. అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పూర్తిగా కుప్పం నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చంద్రబాబును ఓడించాలని ప్రయత్నం చేశాడు. కుప్పం కార్యకర్తలపై అక్రమంగా హత్యాయత్నం, హత్య కేసులు పెట్టి వేధించారు. మమ్మల్ని, ఓటర్లను బెదిరిం చాడు. మేం ఒకానొక స్థాయిలో నిరాశకు గురయిన ప్పటికీ, తేరుకుని ఎన్నికల కురుక్షేత్రంలో గెలుపును సాధించాం. ఎమ్మెల్సీ శ్రీకాంత్ యువతను పెద్దఎత్తున ప్రోత్సహించి, పెద్దిరెడ్డి ప్రయత్నాలను తిప్పి కొడుతూ మమ్మల్ని ముందుకు నడిపించారు. కుప్పం నియోజక వర్గాన్ని నారా వారి కుప్పంగా నిలబెట్టేం దుకు మా శాయ శక్తులా పోరాడతాం.. పార్టీని మరింత పటిష్ఠంగా నిల బెడతాం. 2024 ఎన్నికల్లో వైసీపీ నేతలతో కాదు రాక్షసులతో పోట్లాడి చంద్రబాబును గెలిపించుకున్నాం. మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన వారిని పార్టీలో చేర్చు కుంటున్నారు అనే వార్తలు వస్తున్నాయి... దయచేసి అటువంటి వాటిపై అధిష్ఠానం దృష్టిసారించాలి. కుప్పంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువతకు భవిష్యత్తు చూపించాలని కోరారు.

దీనిపై భువనేశ్వరి స్పందిస్తూ ఎంతో మంది టీడీపీ కార్యకర్తలు తమ ప్రాణాలను పార్టీకోసం పణంగా పెట్టారు.. వారందరికీ జోహార్లు అన్నారు. నందం సుబ్బయ్య అనే టీడీపీ కార్యకర్తను, అదే విధంగా తోట చంద్రయ్య అనే కార్యకర్తను జై వైసీపీ, జై జగన్ అన లేదని వైసీపీ నాయకులు పాశవికంగా పీక కోసి చంపా రని ఆవేదన వ్యక్తంచేశారు. కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్త లకు పార్టీ అన్నివేళలా అండగా నిలబడుతుందన్నారు. నేను నిజంగెలవాలి కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశానంటే...అది కుప్పం ప్రజలు,పార్టీకార్యకర్తలు ఇచ్చిన ధైర్యమే అన్నారు. వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి వేధించారు. కుప్పం మున్సిపాలిటీలో 12వేల మెజార్టీరావడం చాలా ఆనందం... అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీకోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పనిచేసి మంచి ఫలితాలు తెచ్చారు. నేను నిజం గెలవాలి యాత్ర చేసిన ప్పుడు ధైర్యం చెప్పడానికి, ప్రోత్సహించడానికి చంద్ర బాబు నాకళ్లముందు లేరు... కానీ పార్టీ కార్యకర్తలు నాకు ఇచ్చిన ధైర్యం, ప్రోత్సాహంతో రాష్ట్రమంతా విజ యవంతంగా నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేశాను. కుప్పం మున్సిపాలిటీకి రూ.250కోట్లు చంద్రబాబు మంజూరు చేశారు. కుప్పం ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టోను చంద్రబాబు తప్పకుండా త్వరగా అమ లు చేస్తారు. గతంలో మహిళలు బయటకు రాలేదు.. కానీ 2024 ఎన్నికల సమయంలో ఊహించని రీతిలో మహిళలు రోడ్లపైకి వచ్చి పార్టీకోసం పనిచేశారు. చంద్రబాబును గెలిపించారు. ఇదే స్ఫూర్తిని రానున్న కాలంలో కొనసాగించి పార్టీని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని భువనేశ్వరి విజ్ఞప్తి చేశారు.















# మహిళల అండతోనే అఖండ విజయం

- మీ కష్టాల్లో తోడుంటాను
- సమస్యలు పరిష్కరిస్తాను
- వలసల నివారణకు కుప్పంలో మూడు భారీ పరిశ్రమలు
- ఎన్.కొత్తపల్లి మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రత్యేకించి కుప్పం నియోజకవర్గ ప్రజలు ఎన్నో అరాచకాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. కుప్పం నియోజకవర్గంలోని ఎన్.కొత్తపల్లి గ్రామంలో బుధవారం మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను అంతం చేసేందుకు కూటమి ప్రభుత్వాన్ని తెచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ పాలనలో స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి లేదు, స్వేచ్ఛగా ఓట్లు వేసే పరిస్థితులు కూడా లేవు. రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో ప్రజాప్రభుత్వాన్ని తీసుకొచ్చి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సాధించుకున్నారు. 2024 ఎన్నికల్లో మహిళలు తమ కుటుంబ సభ్యులను ప్రోత్సహించి ముందుకు నడిపించారు..అందుకే ఇంత గొప్ప ఫలితాలను మనం సాధించాం. చంద్రబాబును కుప్పం ప్రజలు 8సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు, 4సార్లు ముఖ్యమంత్రిగా చేసుకున్నారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ప్రత్యేక మ్యానిఫెస్టోను ఎన్నికల సమయంలో ఇచ్చారు..దీన్ని అమలు చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. కుప్పం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోయారు. ఈ పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో కుప్పంలో మూడు పెద్ద పరిశ్రమలు తీసుకురావాలని చంద్రబాబు సంకల్పించారు. ఎన్.కొత్తపల్లి, పైపాళ్యం గ్రామాలు ఎన్నికల్లో చాలా మంచి మెజార్టీ తెచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తారు. నేను ఇక్కడికి ముఖ్యమంత్రి భార్యగా రాలేదు...మీలో ఒక మహిళగా, మీ సుఖసంతోషాలు పంచుకునేందుకు వచ్చాను. గత ఐదేళ్లు మహిళలు కూడా అనేక సమస్యలు, కష్టాలు ఎదుర్కొన్నారు. నేను నిజం గెలవాలి కార్యక్రమం చేసిన సమయంలో మహిళల కష్టాలు చూశాను. వైసీపీ ప్రభుత్వం అమ్మిన కల్తీ మద్యం తాగి అనేక మంది చనిపోయారు. ఆయా కుటుంబాల్లోని మహిళలు అప్పట్లో నన్ను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. రానున్న కాలంలో మీ ప్రతి కష్టంలోనూ మీకు తోడుగా ఉంటాను. మీ సమస్యలను పరిష్కరిస్తాను. కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిలు, రోడ్లు, అందుబాటులో పాఠశాలలు వంటి మౌలిక సదుపాయాలను తీసుకురావడానికి చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. కుప్పం అభివృద్ధి కోసం ప్రత్యేక అధికారిని చంద్రబాబు నియమించారు. ఆయన మీ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని భువనేశ్వరి భరోసా ఇచ్చారు.

### భువనమ్మ రాక మనకు పండుగ: ఎమ్మెల్సీ శ్రీకాంత్

కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గానికి భువనమ్మ రావడం మనకు పండుగ లాంటిదన్నారు. చంద్రబాబు, లోకేష్, భువనమ్మ కుప్పం ప్రజలపై ప్రేమాభిమానాలు కురిపించడం మన అదృష్టం. మహిళలకు ఎలాంటి సమస్యలు ఉన్నా భువనమ్మకు వినతిపత్రంలో తెలియజేస్తే వెంటనే పరిష్కరిసారని చెప్పారు.

### మౌలిక సదుపాయాలు కల్పించాలి: సర్పంచ్ రాజశేఖర్

కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజశేఖర్ మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీలో 2024లో మంచి మెజార్టీ వచ్చిందన్నారు. మా గ్రామ పీహెచ్సీలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. మా గ్రామంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. మా గ్రామంలోని పాడి రైతులకు బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది. గ్రామంలో ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లకు ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**పవిత్ర, ఎన్.కొత్తపల్లి:** గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు. 2014, 2018లో చంద్రబాబు డీఎస్సీలు ఇచ్చారు. జగన్ డీఎస్సీ గురించి పట్టించుకోకపోవడం వల్ల నిరుద్యోగం పెరిగిపోయింది. చంద్రబాబు సీఎం అవగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం చాలా సంతోషం. కుప్పంలో ఉన్న పలువురు నిరుద్యోగులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలి.

**భువనేశ్వరి:** డీఎస్సీపై చంద్రబాబు తొలిసంతకం చేసి మీకు మేలు చేయడం చాలా సంతోషం. కుప్పంలోని మిగిలిన నిరుద్యోగులకు ప్రత్యేక మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాల ద్వారా చంద్రబాబు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారు.







## ఏనుగు దాడిలో గాయపడిన వ్యక్తికి చెక్కు అందజేత

కొంతకాలం క్రితం నూలుకుంట గ్రామానికి చెందిన కరిసిద్ధప్ప అనే వ్యక్తిపై ఏనుగు దాడి చేసింది. ఈ దాడిలో కరిసిద్ధప్ప తీవ్రంగా గాయపడ్డారు. కరిసిద్ధప్పకు అటవీశాఖ నుండి పరిహారంగా వచ్చిన రూ.88,745 చెక్కును నారా భువనేశ్వరి ఎన్.కొత్తపల్లి గ్రామంలో అందించారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



చైతన్యరథం

# చంద్రబాబు ప్రజల మనిషి



- కుటుంబం కన్నా ప్రజల గురించే ఎక్కువగా ఆలోచిస్తారు
- మీ ప్రేమ, అభిమానమే నన్ను ఇక్కడికి తీసుకొచ్చింది
- కుప్పంలో అన్ని ప్రాంతాలను చంద్రబాబు అభివృద్ధి చేస్తారు
- నడుమూరు గ్రామ మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): చంద్రబాబు గెలుపు కోసం నిద్రలేని రాత్రులు గడిపి ఎన్నికల్లో గొప్ప విజయాన్ని అందించారని కుప్పం నియోజకవర్గ ప్రజలకు నారా భువనేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు. కుప్పం ప్రజల ప్రేమ, అభిమానం, ఆదరణ, సంతోషం తనను ఇక్కడి కి తీసుకొచ్చిందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడుమూరు గ్రామంలో బుధవారం మహిళలతో ముఖా ముఖి కార్యక్రమంలో భువనేశ్వరి మాట్లాడుతూ చంద్ర బాబును 8సార్లు ఎమ్మెల్యేను చేసి, 4సార్లు ముఖ్య మంత్రి చేసిన ఘనత కుప్పం నియోజకవర్గం ప్రజలకే దక్కుతుందన్నారు. చంద్రబాబు ప్రజల మనిషి.. కుటుంబం కంటే ప్రజల గురించే ఎక్కువ ఆలోచిస్తారు. వైసీపీ పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధిని గాలి కొదిలేసి దొరికిందల్లా దోచుకుతిన్నారు. నేడు చంద్ర బాబు మీ కోసం ఏది చేయాలన్నా వైసీపీ చేసిన దోపిడీ ఫైళ్లు బయటపడుతున్నాయి...వీటిని సరిదిద్ది తిరిగి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి కొంత సమయం పడుతుంది.. ఓపికతో ఉండాలని మిమ్మల్ని కోరుతున్నాను. చంద్రబాబు చివరి నిమిషం వరకు మీకోసం కష్టపడతారు.గత రాక్షస పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలంతా బాధితులే. 2024 ఎన్నికల పోరాటం ఓ స్వాతంత్ర్య ఉద్యమంలా జరిగింది. రాష్ట్ర ప్రజలు తాము ఐదేళ్లు కోల్పోయిన హక్కులు, స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడం కోసం ఓట్ల ఉద్యమానికి తెరలేపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 83శాతం ఓట్లు ఏపీలో పోలయ్యాయి. ఇది వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం. కూటమి ప్రభుత్వం మీకు సంక్షేమం, రక్షణ, అభివృద్ధిని అందిస్తుంది అని గుర్తుపెట్టుకోండి. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు నష్టపోవడం తప్ప వచ్చిందేమీ లేదు...పేదవాళ్ల ఆస్తులను సైతం వైసీపీ నాయకులు కబ్జాలు చేశారు, దోచుకున్నారు. కుప్పంలోని అన్ని ప్రాంతాలు మాకు సమానమే.. చంద్రబాబు పాలనలో ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. టీడీపీ కార్యకర్తలను నా జీవితంలో నేను మరచిపోలేను. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పుడు కార్యకర్తలు ఏ విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారో చంద్రబాబు టీడీపీని ముందుకు నడిపిస్తున్నప్పుడు నేడు అదే స్ఫూర్తిని చాటుకుంటున్నారు. పార్టీలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, గౌరవం దక్కుతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 5 ముఖ్యమైన అంశాలపై తొలి సంతకం చేశారు. వీటితో పాటు మిగిలిన హామీలన్నింటినీ రానున్న కాలంలో అమలు చేస్తారు. యువత, మహిళలు, రాష్ట్ర ప్రజలందరికోసం చంద్రబాబు కష్టపడుతున్నారు. నిజం గెలవాలని అనే కార్యక్రమాన్ని నేను నిర్వహించినప్పుడు కార్యకర్తలు నాకు అండగా నిలిచారు. ఆ సమయంలో కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించాను. ఆ సమయంలో నేను కార్యకర్తల సంక్షేమం కోసం చేతనైన సాయం చేయాలని అనుకున్నాను...అందుకే కుప్పంలో రెండు గ్రామాలను ముందస్తుగా దత్తత తీసుకున్నాను. నిజం గెలవాలి కార్యక్రమం నిర్వహించినప్పుడు మీరు చూపించిన ప్రేమాభిమానాలే నన్ను మరోసారి మీ ముందుకు తీసుకొచ్చాయి. మీ అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు...నమస్కారాలు అంటూ భువనేశ్వరి ప్రసంగం ముగించారు.



## జాతరలా స్వాగతం పలికారు: ఎమ్మెల్సీ శ్రీకాంత్

భువనమ్మ కుప్పం నియోజకవర్గానికి రావడంతో పండుగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. నడుమూరు గ్రామస్తులు భువనమ్మకు స్వాగతం పలికిన విధానం జాతరను తలపించింది. చంద్రబాబు కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారు. కుప్పం అభివృద్ధి కోసం చంద్రబాబును భువనమ్మ ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నారన్నారు.

కార్యక్రమం ముగిసిన అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను భువనమ్మ తిలకించారు. కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు.



## భువనమ్మకు ఘనస్వాగతం

అంతకుముందు భువనేశ్వరికి నడుమూరు గ్రామ మహిళలు, స్థానికులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభాలతో స్వాగతం పలికారు. భువనమ్మ రాకతో నడుమూరు గ్రామంలో కోలాహలం నెలకొంది. మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి గ్రామ మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. మహిళలు కోలాటం ఆడుతూ భువనమ్మను సభా ప్రాంగణానికి తీసుకెళ్లారు. భువనమ్మకు స్వాగత కార్యక్రమంలో విద్యార్థినులు పెద్దసంఖ్యలో పాల్గొనటం విశేషం.








# చంద్రబాబు అంటేనే ఆడబిడ్డలకు అండ

- ఆయన పాలనలో మహిళలకు భద్రత
- ప్రజల సంతోషమే ఆయనకు ముఖ్యం
- పైపాళ్యం సభలో భువనేశ్వరి ఉద్ఘాటన
- గ్రామాన్ని దత్తత తీసుకున్న భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): చంద్రబాబు పాలనలో మహిళలకు భద్రత ఉంటుందని నారా భువనేశ్వరి అన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తారన్నారు. అవే కాకుండా ప్రజల సంతోషం కోసం ఇంకెంత చేయగలరో అవన్నీ చేస్తారన్నారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని పైపాళ్యం గ్రామాన్ని భువనేశ్వరి బుధవారం దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ పైపాళ్యం గ్రామ ప్రజలకు, తెలుగు మహిళలకు, ఆడబిడ్డలకు హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. వైసీపీ పాలనలో అనేక అరాచకాలతో విసిగిపోయిన మీరు 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేశారు. వైసీపీ పాలనలో ఒక్క గ్రామం కూడా అభివృద్ధి చెందలేదు. రాష్ట్రంలో నేడు కొలువుదీరిన కూటమి పాలనలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు..మీకు పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉంటుంది. రాష్ట్ర ప్రజలంతా ఒకే తాటిపైకి వచ్చి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి, ప్రజాప్రభుత్వాన్ని తీసుకొచ్చారు. చంద్రబాబు నాయకత్వం గురించి మీరందరికీ తెలుసు. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా పేదల పొట్ట కొట్టింది. చంద్రబాబు ప్రజలకు ముఖ్యమైనవన్నీ అందిస్తారు...ఆగష్టు 15న పేదవారికోసం అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తారు. రోజుకు 2.70లక్షల మంది చొప్పున, సంవత్సర కాలంలో 7.5కోట్ల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేశారు. చంద్రబాబు గత పాలనలో అమలు చేసిన పథకాలను మళ్లీ అమలు చేస్తారు. గతంలో వైసీపీ నాయకులు నోటికొచ్చిన హామీలు ఇచ్చి మిమ్మల్ని మోసం చేశారు...ప్రశ్నిస్తే దాడులు చేశారు, అక్రమ కేసులు పెట్టారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ఏమేమి ఇస్తామని చెప్పారో అవన్నీ ఇస్తారు. కుప్పం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తెచ్చిన పైపాళ్యం ప్రజలందరికీ నా నమస్కారాలు. ఈ గ్రామాన్ని రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు నా వంతు కృషి చేస్తాను. ప్రాణాలను అడ్డుపెట్టి కుప్పంలో చంద్రబాబును గెలిపిస్తున్న ఘనత మన పార్టీ కార్యకర్తలది...ఇతర ఏ పార్టీకి ఇటువంటి కార్యకర్తలు లేరు. పార్టీ కార్యకర్తలు, మహిళలను చూస్తే నాకు బంగారుపాళ్యంలోని హంసవేణి గుర్తుకొస్తుంది. నేను నిజం గెలవాలి కార్యక్రమానికి వెళ్లినప్పుడు హంసవేణిని పరామర్శించాను. కేవలం కుళాయిలో మంచినీరు రావడం లేదు, రిపేరు చేయించాలని వైసీపీ నేతలను అడిగినందుకు ఆమె రెండు కళ్లను వైసీపీ దుర్మార్గులు పీకేశారు. ఇలాంటివి మరెన్నో దుర్మార్గపు పనులకు పాల్పడ్డారు. చంద్రబాబు పాలనలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తారు. ఏపీ విభజన తర్వాత రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక 6ఏళ్ల బాలికపై 60ఏళ్ల వృద్ధుడు అత్యాచారం చేస్తే ఆ నిందితుడు చంద్రబాబు తీసుకునే చర్యలకు ముందుగానే భయపడి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా భువనేశ్వరి గుర్తు చేశారు. వైసీపీ చేతకాని పాలనలో మన రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. 2019లో కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలిచి ఉంటే మన రాష్ట్రం నేడు ప్రపంచస్థాయిలో నిలబడేది. నేడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మరోసారి ప్రపంచ నలుమూలల నుండి పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీల వారు వస్తున్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మరోసారి కోరుకుంటున్నాను. మీరు నాకు పలికిన ఘన స్వాగతం తీరు ఓ పండుగలా అనిపించింది. మీ అందరికీ నా ధన్యవాదాలు. మనకు పదవులు శాశ్వతం కాదు...ప్రేమాభిమానాలు, ఆప్యాయత ముఖ్యం. కార్యకర్తల సంక్షేమమే మన ధ్యేయంగా పార్టీ నేతలు ముందుకు సాగాలని భువనేశ్వరి కోరారు.

## మాట తప్పని భువనమ్మ: ఎమ్మెల్సీ శ్రీకాంత్



తిరుపతి గంగమ్మ జాతరను తలపించేలా పైపాళ్యం ప్రజలు భువనమ్మకు స్వాగతం పలికారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మన కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఎన్నికల ప్రచారం సమయంలో భువనమ్మ మనకు చెప్పారు. అన్న ఎన్టీఆర్ కూతురిగా మాట తప్పకుండా నేడు మన ముందుకు వచ్చి మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు. మీ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నారన్నారు.

## భువనమ్మ సేవలు ఎంతో ఘనం: కార్తీక్

పైపాళ్యం గ్రామంలో 2024 ఎన్నికల్లో బూత్ ఇన్‌చార్జిగా వ్యవహరించానని కార్తీక్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎంతో మంది పేద పిల్లలకు విద్యను అందిస్తున్న భువనమ్మ సేవలు కొనియాడదగినవి. ప్రభుత్వంతో పని లేదు అనే విధంగా ఎన్టీఆర్ ట్రస్టు నుండి గత పాలనలో కూడా పేదవారిని ఆదుకునేందుకు ముందు వరుసలో ఉన్నారు. కోవిడ్ సమయంలో కుప్పంలో 5రోజుల్లో ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటు చేసిన ఘనత భువనమ్మది. మా గ్రామాన్ని భువనమ్మ దత్తత తీసుకోవడం మా అదృష్టం. 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించడానికి నాతో కలిసి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. ఈ గొప్ప విజయాన్ని చంద్రబాబుకు కానుకగా అందించాం. 2024 ఎన్నికల్లో మా బూత్ లో 1720 ఓట్లు టీడీపీకి, 520 ఓట్లు వైసీపీకి వచ్చాయి. మా గ్రామంలో పాఠశాలలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, రోడ్లు వంటి అనేక మౌలిక సదుపాయాలు చంద్రబాబు ఇచ్చారు. రానున్న కాలంలో టీడీపీకి మరిన్ని ఓట్లు పెంచేందుకు కృషి చేస్తామని కార్తీక్ అన్నారు.

## రాజధానికి విజయ్ కుమార్ చెక్కు బహుకరణ

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం పైపాళ్యం గ్రామస్థులు విజయ్ కుమార్, తదితరులు రూ.50వేల చెక్కును నారా భువనేశ్వరికి అందించారు. రాజధాని నిర్మాణంలో తాను కూడా భాగం కావాలనే ఉద్దేశంతో ఈ చెక్కును అందించినట్లు దాతలు ప్రకటించారు.






## ఏమిచ్చినా కుప్పం రుణం తీర్చుకోలేం



- ఈ ప్రాంతాన్ని చంద్రబాబు మరింత అభివృద్ధి చేస్తారు
- గుడ్డనాయనిపల్లి మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి అని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గంలోని గుడ్డనాయనపల్లి గ్రామంలో బుధవారం మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి మాట్లాడారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. జగన్ సీఎం అయ్యాక ఆ పథకాలన్నింటినీ రద్దు చేసి మహిళలను వేధించాడన్నారు. కుప్పం ప్రజల ఉత్సాహం, గౌరవం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీకోసం మీరు చూపిస్తున్న అభిమానం చూసి నాకు ఆనందంగా ఉంది. దుర్మార్గపు పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు 2024 ఎన్నికల్లో మహిళలు నడుం బిగించారు..ఆ స్ఫూర్తి నేడు స్పష్టంగా కనిపిస్తోంది. చంద్రబాబును 53రోజులు వైసీపీ ప్రభుత్వం అక్రమంగా జైల్లో నిర్బంధిస్తే రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రోడ్లమీదకు వచ్చి పోరాడారు... గతంలో ఎన్నడూ లేని విధంగా దేశవ్యాప్తంగా చంద్రబాబుకోసం ప్రజలు రోడ్లమీదకు వచ్చారు. తెలుగు ప్రజల రుణం తీర్చుకోలేనిది...మీరు మా కుటుంబంపై చూపించే ప్రేమకు మేం ఇచ్చినా రుణం తీరదు. చంద్రబాబు తన చివరి నిమిషం వరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కష్టపడేందుకు సిద్ధంగా ఉన్నారు. రానున్న కాలంలో కుప్పం నియోజకవర్గానికి చంద్ర బాబు ప్రకటించిన ప్రత్యేక మ్యానిఫెస్టోలోని అంశాలన్నింటినీ అమలు చేస్తారు. ఇప్పటి కే కుప్పం ప్రాంతంలో కేంద్రీయ విద్యాల యాన్ని తెచ్చేందుకు చంద్రబాబు ప్రణాళి కలు సిద్ధం చేశారు.. ఇక్కడితో ఆగకుండా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీ కార్యకర్తల ను అతి కిరాతకంగా వేధించారు...అక్రమ కేసులు బనాయించారు. ఒక్కొక్కరిపై 10 నుండి 30కేసులు బనాయించి కక్షసాధిం పు చర్యలకు పాల్పడ్డారు. పార్టీని నిలబెట్టేం దుకు కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగు దేశంపార్టీ నిత్యం అండగా నిలుస్తుంది. కూటమి పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉం టుంది... రాష్ట్ర ప్రజలంతా సుఖసంతో షాలతో ఉంటారని భువనేశ్వరి అన్నారు.

## గత ప్రభుత్వ పాపాలు వెంటాడుతున్నాయి

- సరిదిద్దేందుకు చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారు
- హామీలన్నీ తప్పక నెరవేరుస్తారు
- అభివృద్ధితో పాటు సంక్షేమాన్నీ అందిస్తారు
- ఉర్ల ఓబనపల్లి మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి



కుప్పం(చైతన్యరథం): చంద్రబాబు పై మీకున్న అభిమానం, ప్రేమను 2024 ఎన్నికల్లో మరోసారి చాటుకున్నారని కుప్పం నియోజకవర్గ ప్రజలకు నారా భువనేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ఉర్ల ఓబనపల్లి గ్రామంలో బుధవారం మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో సభా ప్రాంగణం వద్ద చెట్టును నాటిన భువనేశ్వరి మొక్కను నాటారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ ఉర్లఓబనపల్లి గ్రామానికి రావడం తనకు చాలా ఆనందం గా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువాళ్లందరూ ఏపీకి వచ్చి నిలబడి, గ్రామస్థాయి వరకు వెళ్లి మంచి, చెడులను వివరించి ఓట్లపై అవగాహన కల్పించార న్నారు. ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలి పారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కుటుంబాల కోసం కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించారు..అందుకే ప్రజాప్రభుత్వం భారీ మెజార్టీతో అధికారం లోకి వచ్చింది. మీ ఓట్లతో ప్రజాప్రభు త్వాన్ని తీసుకొచ్చారు. 2014-19 మధ్య చంద్రబాబు పాలన చూసిన ప్రజలు, 2019-24 మధ్య వైసీపీ పాలనను కూడా చూశారు. అందుకే 2024లో ఏ ప్రభుత్వం అవసరమో తెలుసుకుని విజ్ఞతతో ఓట్లు వేసి తీర్పునిచ్చారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేశారో చూశారు. నేడు ఆ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర పౌరులు అనుభవిస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం చంద్రబాబు లోటు బడ్జెట్లో రాష్ట్ర పగ్గాలు చేపట్టారు..కానీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడపించేందుకు ప్రయత్నించారు. 2019లో చంద్రబాబు మరోసారి అధికారంలోకి రాకపోవడం వల్ల వైసీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. నేడు వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిచేసేందుకు చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలన వల్ల రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది... రాష్ట్రం అప్పుల్లో మునిగిపోయింది. రాష్ట్ర ప్రజలంతా కొంచెం ఓపికగా ఉండాలి...చంద్రబాబుకు కొంత సమయం ఇస్తే మీకు అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు సంక్షేమ పథకాలన్నీ అందిస్తారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలన్నింటినీ చంద్రబాబు అమలు చేస్తారు. కార్యకర్తల త్యాగాలను మేం ఎప్పుడూ మరచిపోలేము...మీకు టీడీపీ ఎప్పుడూ రుణపడి ఉంటుంది. గతంలో కార్యకర్తల కోసం లోకేష్ అనేక కార్యక్రమాలు చేశారు...రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు అమలుచేసి మిమ్మల్ని ముందుకు నడిపించే బాధ్యత మా కుటుంబంపై ఉంది. మా కుటుంబంపై మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు నా ధన్యవాదాలు, కృతజ్ఞతలు అంటూ భువనేశ్వరి ప్రసంగం ముగించారు.

# గెలుపు ఫలాలను ప్రజలకు అందించాలి

- జనం సమస్యలు పరిష్కరించాలి
- అందుకు కంకణబద్ధులు కావాలి
- కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో భువనేశ్వరి





కుప్పం (చైతన్యరథం): రాజకీయాలు, వ్యాపార రంగాల్లో టీమ్ వర్క్ అనేది చాలా ముఖ్యం అని ముఖ్య మంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. అభివృద్ధి జరగాలంటే టీమ్ మధ్య సమన్వ యం అనేది చాలా ముఖ్యం అన్నారు. హెరిటేజ్ సంస్థ లో నేను మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నప్పటికీ, కింది స్థాయి ఉద్యోగులతో కూడా కలిసి, సంస్థ అభివృద్ధిలో వారిని సమన్వయం చేసేందుకు నా శాయశక్తులా ప్రయత్నం చేస్తానని తెలిపారు. కుప్పంలో బుధవారం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మనం గెలిచాం అనేది ఒక అంశం అయితే... గెలుపు ఫలాలను ప్రజలకు అందించటం మరో అంశమన్నారు. ఈ విషయంలో సమన్వయ కమిటీ సభ్యులు కంకణబద్ధులు కావాలన్నారు. కార్య కర్తలు, ఓటర్లను మనం దృష్టిలో పెట్టుకోవాలి... వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తే వారు సంతో షంగా ఉంటారు. నా కుప్పం పర్యటనలో సామాన్యు లంతా రోడ్లు, లైట్లు, కుళాయిలు, రెవెన్యూ సమస్యలు అత్యధికంగా నా దృష్టికి తెస్తున్నారు.వాటిపై సమన్వయ కమిటీ, అధినాయకత్వం దృష్టి పెట్టాలి. నేను కూడా ప్రతి 3నెలలకు ఒకసారి నియోజకవర్గానికి వస్తాను.. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు. కుప్పంలో ఘన విజయానికి కృషి చేసిన సమన్వయకమిటీ సభ్యులం దరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

### భువనమ్మ నాయకత్వం స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్సీ శ్రీకాంత్

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజకీయాలు అంటే తెలియని భువనమ్మ ఎన్నికలకు ముందు, అదేవిధంగా చంద్రబాబు అరెస్టు తర్వాత బయటకు వచ్చి వేలాది కిలోమీటర్లు ప్రయా ణం చేసి నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలకు ధైర్యం చెప్పారని అన్నా రు. భువనమ్మ ఎంతో స్ఫూర్తిదాయకమైన నాయకత్వా న్ని ప్రదర్శించారు. హెరిటేజ్ కంపెనీ బాధ్యతలను భువనమ్మకు చంద్రబాబు అప్పజెబితే దాన్ని ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో అందరికీ తెలుసు. అదేవిధంగా భువనమ్మకు చంద్రబాబు నిజం గెలవాలి అనే కార్యక్రమం చేయాలని సూచించినప్పుడు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా కార్యక్రమాన్ని పోరా ట స్ఫూర్తితో నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భువనమ్మ తిరిగిన పోలింగ్ బూత్‌లలో గతం కంటే ఎక్కువ మెజార్టీ స్పష్టంగా కనిపించింది. ఎన్నికల ముం దు ఇచ్చిన మాట ప్రకారం నేడు కుప్పం ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. రాష్ట్రానికి ఓ నిజ మైన యువ నాయకుడిని భావితరాలకు అందించిన ఘనత భువనమ్మకే దక్కుతుంది...నియోజకవర్గానికి ఏ సమస్య ఉన్నా నేడు భువనమ్మ దృష్టికి తీసుకెళ్లి త్వరి తగతిన సమస్యలను పరిష్కరించుకునేందుకు మార్గం ఏర్పడింది. రానున్న 5ఏళ్లు గతంలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి ప్రణాళికలను చంద్రబాబు ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించా రు. కుప్పం నియోజకవర్గం కోసం ప్రస్తుతం రూ.250 కోట్లను చంద్రబాబు మంజూరు చేశారు.కుప్పం మున్సి పాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని చంద్ర బాబు భావిస్తున్నారు. సెజ్ ఏర్పాటు కోసం 2వేల ఎకరాలు చూడాలని, అవసరమైతే కొనుగోలు చేద్దాం అని చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. కుప్పం నియోజకవర్గం పట్ల చంద్రబాబు మరింత అంకిత భావంతో ఉన్నారు. మొదటి 40 రోజుల్లోనే కుప్పం నియోజకవర్గానికి కేంద్ర సంస్థలను తెచ్చారు...కుప్పం పట్ల చంద్రబాబు చిత్తశుద్ధి ఏంటో చెప్పేందుకు ఇదే నిదర్శనం. సెజ్‌లో మరిన్ని కంపెనీలు పెట్టి 25వేల నుండి 30వేల మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవ కాశాలు నేరుగా అందించేందుకు చంద్రబాబు ఆలోచి స్తున్నారు. అనుకున్నంత మెజార్టీ ఎన్నికల్లో రాకపోవ డం కొంత నిరాశకు గురిచేసినా, రాక్షసులతో యుద్ధం చేసి గెలిచాం అని చెప్పుకోవచ్చు. అనేక ఇబ్బందులు, నిర్బంధాలు, అక్రమ కేసులను ఎదుర్కొంటూ 2024 కురుక్షేత్రాన్ని గెలిచాం. 2029నాటికి లక్ష మెజార్టీ లక్ష్యంతో నేటి నుండే పనిచేస్తాం. నియోజక వర్గంలోని కార్యకర్తలు,ప్రజలు అన్ని విధాలా సంతోషంగా ఉండం దుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటాం. కుప్పం నియోజకవర్గంలో అధినేత ఆలోచనలను అమలు చేస్తూ,కుప్పం నియోజకవర్గాన్ని శత్రుదుర్భేద్యంలా తీర్చి దిద్దేందుకు మా వంతు ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్సీ శ్రీకాంత్ అన్నారు.

### కార్యకర్తలకు అండా ఉంటాం: పీఎస్ మునిరత్నం

నియోజకవర్గ సమన్వయకర్త పీఎస్ మునిరత్నం మట్లాడుతూ అధికారంలో ఉండగా కొన్ని చిక్కుముడు లు వస్తాయి... వాటిని అధిగమించేందుకు ఉమ్మడిగా పనిచేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో పరిపాలన, అభివృద్ధి, సంక్షేమంపై పూర్తిస్థాయి దృష్టి పెట్టి కార్య కర్తలకు అండగా నిలబడతాం. ప్రజాధనాన్ని ప్రజలకు అందించాలనేది చంద్రబాబు నైజం...దానిని మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లేందుకు కుప్పం నియో జకవర్గ నాయకులందరం జాగ్రత్తలు తీసుకుంటాం. రానున్న 5 సంవత్సరాలు కుప్పం చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచిపోతుంది.

సమన్వయ కమిటీ సభ్యులు టీమ్ వర్క్‌తో పనిచేయాలి, ఈర్ష్య, ద్వేషాలను ప్రక్కన బెట్టాలి. పార్టీ పటిష్టానికి కృషి చేయాలి. కుప్పం నియో జకవర్గం నుండి చంద్రబాబుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయ కమిటీ జాగ్రత్తలు పాటించాలి... సమన్వయం పాటించాలి. నియోజకవర్గ అభివృద్ధికి భువనమ్మ నడుం బిగించడం చాలా అదృష్టం, సంతోష దాయకం అని మునిరత్నం అన్నారు.

# జగన్‌రెడ్డి అండతో
# రికార్డు స్థాయిలో భూకబ్జాలు





- ఆ పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా చెలరేగిపోయారు
- అడ్డుకోవాల్సిన అన్ని వ్యవస్థలు మిన్నకుండిపోయాయి
- వారి ఆక్రమణలపైనే అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి
- గత ప్రభుత్వంలో రెవెన్యూ ఉద్యోగులు సైతం దగా పడ్డారు
- టీఏ, డీఏలను రద్దు చేసి వారిని మోసగించారు
- మీటర్ రీడర్స్ ఉద్యోగుల డబ్బును దోచుకున్నారు
- బాధితుల సమస్యలపై సంబంధిత అధికారులు స్పందిస్తారు
- రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్
- టీడీపీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో బుధవా రం రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ కూడా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై, వైసీపీ నేతల భూ ఆక్రమణలపై ప్రజల నుంచి వినతిపత్రాలు పెద్దఎత్తున వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ అండతో భూములను 22ఏలో పెట్టి భూ యజమానులను బెదిరించి కబ్జా చేశారన్నారు. భూ సర్వేల పేరిట రైతులపై ఒత్తిడి తెచ్చి వారి భూములను దోచుకున్న పాపం వైసీపీ నాయకులదేనని మండిపడ్డారు. భూ ఆక్రమణలపై వచ్చిన వినతిపత్రాలలో ఎక్కువగా వైజాగ్ ప్రాంతానివే ఉన్నాయని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో వీఆర్వోలకు జీతా లు, టీఏలు, డీఏలు అందాయని, కానీ వాటిని రద్దు చేసి ఉద్యోగులను మోసగించిన ఘనత మాత్రం వైసీపీ ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు. జీతాలు ఇస్తే చాలనే దుర్భర స్థితికి ఉద్యో గులను చేర్చిందన్నారు. మీటర్ రీడర్స్‌కు టీడీపీ ప్రభుత్వం రూ.3.60 పైసలు ఇస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.3లకే పరిమితం అయిందని, ఆ 60 పైసలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో వైసీపీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. భూ సమస్యలతో పాటు విద్యుత్, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వివరించారు. వినతిపత్రాలను చూస్తుంటే గత ఐదేళ్ల పాలనలో ప్రజలు, మహిళలు, వృద్ధులు పడిన ఇబ్బందులు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయని, ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

### వైసీపీ భూ కబ్జాల నుంచి రక్షించాలని వేడుకోలు

పిఠాపురంలో తనకున్న 4 సెంట్ల భూమిని వైసీపీ నేత ఆక్రమించుకుని ఫెన్సింగ్ వేసి ఇబ్బందులు పెడుతున్నారని రేపల్లె నియోజకవర్గం గూడవల్లికి చెందిన జి.వాణిశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లితండ్రులు తనకు పసుపు కుంకుమ కింద ఇచ్చిన 33 సెంట్ల స్థలంపైన వైసీపీ నేతలు కొట్టేసేందుకు తనను అమ్ముకోనివ్వకుండా ఏడాదిగా ఇబ్బందులు పెడుతున్నారని మాచర్లకు చెందిన బత్తుల లక్ష్మీ చెప్పారు. రేపల్లెలో తన పేరు మీద ఉన్న స్థలం, రెండస్తుల ఇల్లు అసైన్ ల్యాండ్ జాబితాలో చేర్చారని, తాను 20 ఏళ్ల పై నుంచే వాటికి అన్ని రకాల పన్నులు కడుతున్నానని, అన్ని ఆధారాలు ఉన్నాయని న్యాయం చేయా లని రెపల్లెకు చెందిన భారతి కోరారు. గ్రామ సహాయకుల సంఘం ప్రతి నిధులు గత వైసీపీ ప్రభుత్వం తమకొస్తున్న డీఏను తొలగించిందని, అంతేకాక చెల్లించిన మొత్తాలను కూడా రికవరీ చేసిందని న్యాయం చేయాలని కోరారు. ఇలా బుధవారం వచ్చిన అర్జీల్లో 90 శాతం వరకు భూములకు సంబంధించిన సమస్యల వినతులే వచ్చాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్ని వినతులను స్వీకరించి శాఖల వారీగా విభజించి అయా సంబంధిత అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## బీజేపీలోకి వచ్చేందుకు
# వైసీపీ ఎమ్మెల్యేలు సిద్ధం

### వద్దంటున్నామన్న ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

అమరావతి(చైతన్యరథం): బీజేపీ, టీడీపీ బంధం ఇక విడదీయ రానిదని కడప జిల్లా జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ముందు బీజేపీ, టీడీపీ పొత్తు కుదరడానికి తాను, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కారణం అన్నారు. అసెంబ్లీ లాబీలో ఆదినారాయణరెడ్డి బుధవారం విలేకరులతో చిట్ చాట్‌గా మాట్లాడారు. కడప ఎంపీ అవినాష్ బెయిల్ సుప్రీంకోర్టులో రద్దయ్యే అవకాశాలున్నాయన్నారు. ఈరోజు ఏపీ నుంచి వచ్చిన లోక్‌సభ స్థానాలే కేంద్రంలో అధికారానికి కారణమయ్యాయన్నారు. ఆడుదాం ఆంధ్ర అను కుంటుంటే వైసీపీ వాళ్లు అసెంబ్లీకి రావట్లేదని చమత్కరించారు. గతం లో మమ్మల్ని ఆడుకున్నారు కదా..మరి మేము ఆడుకోవద్దా అన్నారు. రాయలసీమకు సంబంధించిన ఒక పెద్ద మనిషి నా దగ్గరకు వచ్చాడు.. జగన్ తప్ప మిగిలిన ఎమ్మెల్యేలందరినీ తీసుకొస్తా.. మీరు బీజేపీలో చేర్చుకోండి అని వేడుకున్నాడు. నేను కుదరదు అని చెప్పా. వాళ్ళని చేర్చుకుంటే వాళ్లు చేసిన తప్పులకి మేము బాధ్యులం అవుతాం కదా అని వద్దనిచెప్పా. పెద్దిరెడ్డి చినరెడ్డి అయిపోయాడు. ఆయన చేసిన తప్పి దాలు ఇంకా అనేకం బయటకు వచ్చేలా ఉన్నాయి. హూ కిల్డ్ బాబాయ్ అంటూ సీఎం నన్ను అడగలేదు. విష్ణుకుమార్ రాజుని అడిగాడు.. నన్నుఅడిగితే వాస్తవాలుచెప్పేవాడినని ఆదినారాయణరెడ్డి అన్నారు.

## వైసీపీకి మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య గుడ్ బై

గుంటూరు: వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గుంటూరు పశ్చిమ మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి నాలుగు రోజులు కాకముందే పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. రాజీనామా చేస్తూ ఆయన పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారికే పదవులు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. గతంలో ఉమ్మారెడ్డి వేంకటేశ్వర్లుకి శాసన మండలి చైర్మన్ ఇస్తామన్నారని.. ఇప్పుడు కనీసం ప్రతిపక్ష నేతగా కూడా ఆయనకు అవకాశం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఉమ్మారెడ్డి అనుభవాన్ని పార్టీ వినియోగించుకోలేదన్నారు. శాసనమండలిలో విపక్షనేతగా లేళ్ల అప్పిరెడ్డి ఎంపిక విషయంలోనూ కనీసం ఎవరితోనూ చర్చించలేదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టి మానసికంగా తనను కుంగదీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులకు డబ్బులు ఇచ్చారని, కానీ కాపు అభ్యర్థులకు మాత్రం ఇవ్వలేదని ఆరోపించారు. వైసీపీలో తాను ఇక కొనసాగలేనని అందుకే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కిలారి రోశయ్య ప్రకటించారు. అంతకుముందు గుంటూరు పార్లమెంట్ పరిధిలోని నాయకులతో కిలారి వెంకట రోశయ్య ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాజీనామాపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆయన సొంత పార్టీ, నేతలపైనే తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ పేరు చెప్పుకొని కొందరు పెద్ద మనుషులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్లు వారికి చెప్పారు. ఎంత కష్టపడినా కనీసం విలువ లేకుండా మాట్లాడుతున్నారు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట తాను ఉండలేనని ఆయన చెప్పారు.

## రాష్ట్రవ్యాప్తంగా హింసకు ఒక పార్టీ కుట్ర

### - జనసేన నేత నాగబాబు ఆరోపణ

అమరావతి(చైతన్యరథం): ఏపీలోని టీడీపీ కూటమి పాలన సజావుగా సాగకుండా అడ్డుకునేందుకు ఓ పార్టీ ప్రయత్నిస్తోందని, అది ఏ పార్టీనో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు ఆరోపించారు. రాష్ట్రంలో గొడవలు, అల్లర్లు, హింసాత్మక ఘటనలు జరిపించేందుకు జిల్లాకు రూ. 10 కోట్ల చొప్పున రాబోయే రెండేళ్ల కాలానికి ఖర్చు పెట్టేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నట్టు తమకు సమాచారం అందిందని పేర్కొన్నారు. జిల్లాకు రూ. 10 కోట్ల చొప్పున అల్లర్లకు ఖర్చు చేసే బదులు ఆ డబ్బును సామాన్యుల సంక్షేమానికి ఉపయోగించి చేసిన పాపాలు కడుక్కోవడానికి ఖర్చు చేసి ఉంటే కొంతలో కొంతైనా సానుభూతి వచ్చేదని, కానీ ఇలా అల్లర్ల ద్వారా మధ్యంతర పాలన వస్తుందన్న పనికిమాలిన ఆలోచనలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఇలాంటి క్రూరమైన పథకాల సమాచారం తమదాకా రాదని అనుకోవద్దన్నారు. ఇలాంటి వాటిని దీటుగా ఎదుర్కొంటామని తేల్చిచెప్పారు. హింసాత్మక చర్యలకు ఆ డబ్బును ఖర్చు చేసే బదులు దానిని పేదల కోసం ఖర్చు చేస్తే, వారి పురోగతి కోసం ఖర్చు పెడితే ఈసారి ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందని సలహా ఇచ్చారు. ఇది తానిచ్చే సలహా అని, దానిని పాటించాలని, లేకుంటే మీ కుట్రలను ఎలా అరికట్టాలో కూటమి ప్రభుత్వానికి తెలుసునని నాగబాబు హెచ్చరికలు జారీ చేశారు.

# 'మద్యం' దోషులను కఠినంగా శిక్షించాలి

- డిప్యూటీ సీఎం పవన్ డిమాండ్
- ఖజానాకు రూ.18 వేల కోట్లు కష్టం
- తప్పు చేసినవారిని వదిలేస్తే ప్రజా ప్రతినిధులకు మాట్లాడే నైతిక హక్కు ఉండదు
- చర్యలు తీసుకోవాలన్న పలువురు ఎమ్మెల్యేలు



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న మద్యంకుంభకోణంలో కారకులను కఠినంగా శిక్షించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అక్రమాలపై బుధవారం విడుదలచేసిన శ్వేతపత్రంపై జరిగిన చర్చలో పవన్ మాట్లాడారు. శ్వేత పత్రంలో చెప్పిన దానికంటే ఎక్కువ అక్రమాలే జరిగాయని పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ఖజానాకు రూ.18వేల కోట్లు నష్టం జరిగిందని తెలిపారు. మద్యం కుంభకోణానికి పాల్పడినవాళ్లను కచ్చితంగా శిక్షించాలన్నారు. తప్పు చేసిన వారిని వదిలేస్తే ప్రజాప్రతినిధులకు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదన్నారు. అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్రం కేటాయిస్తే ఎంతో సంబర పడ్డాం. అదే ఎక్సైజ్‌శాఖ నుంచి ఖజానాకు రావాల్సిన రూ.18వేల కోట్లు వచ్చుంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. రూ. 20 వేలు లంచం తీసుకున్న ఓ సాధారణ ఉద్యోగిని శిక్షించగలుగుతున్నాం. ఇంత భారీ మొత్తంలో దోపిడీకి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదల కూడదు. రాజకీయ నేతలు తప్పుచేస్తే శిక్షలు ఉండవా అనే ఆలోచన సామాన్యుడికి కలగకుండా చేయాలి. ఇది రాజకీయ కక్షసాధింపు కాదని.. తప్పుచేసిన వారికి శిక్ష పడి తీరాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు పవన్ పేర్కొన్నారు. ప్రజల్లో మద్యం వ్యసనం తగ్గించేలా డి-అడిక్షన్ సెంటర్లకు బడ్జెట్ కేటాయించాలని పవన్ అన్నారు.

### చర్యలు తీసుకోవాలి: రఘురామకృష్ణరాజు

గత ప్రభుత్వ హయాంలో మద్యం అక్రమాల విషయంలో కేంద్రానికి అనేక లేఖలు రాసినట్లు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తెలిపారు. ఇక్కడ 98 వేల కోట్ల లావాదేవీలు కేవలం నగదు రూపంలో జరిపారని..దీనిపై విచారణ జరగాలని కోరుతున్నామని తెలిపారు. మొత్తం మద్యం అమ్మకాల్లో పన్ను చెల్లించని మద్యం 30శాతం ఉన్నట్లుగా అంచనా ఉందన్నారు. గతంలో మద్యం నమూనాలు ల్యాబ్‌లో పరిశీలిస్తే హానికారక పదార్థాలు ఉన్నట్లుగా వెల్లడయిందన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిన మద్యం కుంభకోణానికి కారకులను వదిలిపెట్టరాదన్నారు.

### అన్నీ దారుణాలే: బొలిశెట్టి శ్రీనివాస్

గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు, కొనుగోళ్లలో ఎన్నో దారుణాలు జరిగాయని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మద్యం అమ్మకాలు మొత్తం నగదు లావాదేవీల్లోనే జరిపారన్నారు. ఇక్కడే అసలుమతలబు ఉందన్నారు. వాస్తం అమ్మకాల వివరాలు వెల్లడి కాకుండా జాగ్రత్త పడ్డారన్నారు. లిక్కర్ విషయంలో మాజీ సీఎం జగన్ చేసిన దారుణాలు ఎవ్వరూ చేయలేదని మండిపడ్డారు. గతంలో ఉన్న బ్రాండ్స్ ఇంకా అమ్ముతున్నామని...వాటిని వెంటనే ఆపివేయకపోతే ఇబ్బందులు వస్తాయన్నారు.

### ఈడీకి అప్పగించాలి: సోమిరెడ్డి

మద్యం దుకాణాల్లో ఏ బ్రాండ్స్ ఉన్నాయో అమ్మేవాడికి తెలియదు,కొనేవాడికి తెలియదు.. కేవలం రేటు చెప్పి అమ్మకాలు జరిపారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఒక పంచాయితీలో జే బ్రాండ్ మద్యం తాగి 20మంది చనిపోయారని తెలిపారు. ఢిల్లీలో రూ.100కోట్లు కోసం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి జైలుకువెళితే ఇక్కడ నెలకు రూ.200 కోట్లు సంపాదించిన వ్యక్తులు ఎన్నేళ్లు జైలులో ఉండాలని ప్రశ్నించారు. ఈకేసును ఈడీకి అప్పగించాలన్నారు.

### శిక్షించాల్సిందే: బుచ్చయ్య చౌదరి

జగన్ నిర్వాకం వల్ల నాటు సారా, గంజాయి పెరిగిందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. ధరలు నిర్ణయించేటప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేట్లు పరిగణలోనికి తీసుకోవాలన్నారు. తప్పులు చేసిన వారు పారిపోతున్నారని.. అటువంటి అధికరులను వెనక్కి పిలిచి శిక్షించాలని డిమాండ్ చేశారు.

### సమాచారాన్ని దాచేస్తున్నారు: కూన రవికుమార్

బేవరేజెస్ కంపెనీల నుంచి డిపోకు వెళ్లకుండా మద్యం నేరుగా షాపులకు వచ్చేదని.. ఎన్నికల సమయంలో కూడా ఇది జరిగిందని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. డిపోల నుంచి ఎంత మద్యం వచ్చింది, ఎంత అమ్మారనేది రహస్యంగా ఉంచారన్నారు. అధికారులు సమాచారాన్ని దాచిపెడుతున్నారన్నారు. ఇది కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

### ఇది చాలా పెద్ద స్కాం: విష్ణుకుమార్ రాజు

మద్యంపై బీజేపీ ప్రత్యేకంగా దృష్టి సారించిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. మద్యం డిస్టిలరీలన్నింటినీ జగన్ బినామీలే నడిపారన్నారు. రూ.100 కోట్లు, రూ.200 కోట్లు కుంభకోణాలకు పాల్పడిన వాళ్లే 6 నెలలుగా జైలులో ఉన్నారన్నారు. ఇది చాలా పెద్ద స్కాం అని గతంలోనే చెప్పానని తెలిపారు. దీనిపై సీబీ సీఐడీ, సీబీఐలతో విచారణ చేయించాల్సిన అవసరం ఉందన్నారు.

---

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో

## ఆస్ట్రేలియా హై కమిషనర్ భేటీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ బుధవారం సాయంత్రం మంగళగిరిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫిలిప్ గ్రీన్‌ని పవన్ సత్కరించి, కూరగాయలతో కూడిన బొకే అందచేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. రాష్ట్రం నుంచి ఉన్నత విద్యకు ఆస్ట్రేలియా వెళ్ళే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, ఆ దేశంలో ఉన్న విద్యావకాశాలు,విద్యా సంస్థల వివరాలను తెలియచేసేందుకు తగిన గైడెన్స్ అందించాలని ఈచర్చల్లో పవన్‌కళ్యాణ్ ప్రస్తావించారు. అందుకు ఆస్ట్రేలియా హై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకి, ఆస్ట్రేలియా హై కమిషన్ ఎకనామిక్ కౌన్సిలర్ జూలియస్ స్టోర్మ్, ఆస్ట్రేలియా హై కమిషన్ అగ్రికల్చర్ కౌన్సిలర్ కిరణ్ కరమిల్ పాల్గొన్నారు.



---

ఆరోగ్య విశ్వవిద్యాలయానికి తిరిగి ఎన్టీఆర్ పేరు..

## ఇదే ఆ మహనీయుడికి నిజమైన నివాళి

- మంత్రి సత్యకుమార్ స్పష్టీకరణ
- అసెంబ్లీలో పేరు మార్పు బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి



అమరావతి(చైతన్యరథం): దివంగత ఎన్టీ రామారావు మహోన్నత ఆశయంతో నాడు హెల్త్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌ను డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా పేరు మార్చే బిల్లును బుధవారం మంత్రి సత్యకుమార్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ వైద్య, దంత, నర్సింగ్, పారా మెడికల్ కోర్సులన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలన్న సదుద్దేశంతో ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయాన్ని ఈ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, విజయవాడలో ఏర్పాటు చేశారన్నారు.దేశంలోనే ఇది మొట్టమొదటి ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అన్నారు. ఎన్టీఆర్ మరణానంతరం ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ విశ్వవిద్యాలయానికి దీనిని స్థాపించిన ఎన్టీఆర్ పేరు పెడితే సముచితంగా ఉంటుందని 1998లో దీనిని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞానవిశ్వవిద్యాలయంగా మార్చారు. వైద్యరంగానికి విశిష్టమైన సేవల్ని ఈ విశ్వవిద్యాలయం అందించింది. మొత్తం 3,14,228 మంది విద్యార్థులు వివిధ కోర్సులు పూర్తిచేసి బయటికొచ్చారు. కేవలం రాజకీయ కారణాలతో గత సీఎం జగన్మోహన్‌రెడ్డి దీనిని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంగా మార్చారు. ఇలా పేరు మార్చడంలో ఉద్దేశమేమిటో నాకు అర్థం కాలేదు. 2022లో 16,297మంది,2023లో 14548 మంది విద్యార్థులు ఈ యూనివర్శిటీ నుండి వివిధ కోర్సులు పూర్తిచేసి బయటికొచ్చారు. యూనివర్శిటీ పేరును మార్చడం వల్ల ఇక్కడ చదివి బయటికొచ్చిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విదేశాలకు వెళ్లిన 500మంది విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని లేఖల ద్వారా తెలిపారు. 7వేల మంది ఎంబిబిఎస్ పట్టభద్రుల అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఒత్తిడికి గురయ్యారు. విద్యార్థుల్లో వ్యతిరేకత వ్యక్తమయ్యింది. ఆందోళనకు గురయ్యారు. యూనివర్సిటీ పేరును మార్చడంతో సర్టిఫికేట్లు నకిలీవా, ఒరిజినల్ వా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. పలు యూనివర్శిటీల్లో ప్రవేశాల విషయంలో ఇబ్బందులెదురయ్యాయి. ఒక గందరగోళ పరిస్థితి నెలకొంది. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నందమూరి తారక రామారావు నీతి, నిజాయితీలతో పాలన సాగించారు. బడుగు, బలహీన, దళిత వర్గాల స్వావలంబన, సాధికారత కోసం పాటుపడిన మహనీయుడాయన. వైద్య విద్యా రంగానికి విశిష్టమైన సేవలందించిన గొప్ప ఆశయాలుగల ఎన్టీఆర్ పేరున ఉన్న యూనివర్శిటీ పేరును ఎందుకు మార్చాల్సి వచ్చిందో నాకర్థం కాలేదు. ఎన్టీఆర్ నెలకొల్పిన నాలుగు మోడల్ కాలేజీల్లో ఒకటైన మదనపల్లిలోని కాలేజీలో చదువుకుని నేనీ స్థాయికొచ్చాను. ఆరోగ్య వర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరుపెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సత్యకుమార్ అన్నారు.

### ఎమ్మెల్యేల సమర్థన

ఈ బిల్లును సభలో పలువురు ఎమ్మెల్యేలు సమర్థించారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును పునరుద్ధరించటం సముచితమన్నారు. మూర్ఖత్వంతో జగన్ తీసుకున్న నిర్ణయాలను సరిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటూ హైకోర్టుకు వెళ్లడం జగన్ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాట్లాడుతూ.. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించటం దారుణమని పేర్కొన్నారు. గతంలో శ్మశాన వాటికలకు తప్ప అన్ని చోట్ల వారి పేర్లు పెట్టుకున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో వివిధ ప్రాంతాల్లో పార్కులకు ప్రసిద్ధుల పేర్లు పెట్టాలని కోరుతున్నానన్నారు. విశ్వవిద్యా లయం పేరు మార్చుతూ తెచ్చిన బిల్లును గద్దె రామ్మోహన్‌రావు, పార్థసారథి, అరవింద బాబు సైతం సమర్థించారు.

# టీడీఆర్ బాండ్ల జారీలో భారీ కుంభకోణం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా టీడీఆర్(ట్రాన్స్‌పరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) బాండ్ల జారీలో భారీ కుంభకోణం జరిగిందని, బాండ్లలో అక్రమాలు చూస్తే ఇలాంటివి కూడా చేస్తారా అనిపించిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికా రులు నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు. అమరావతి సచివాలయంలో పట్టణ ప్రణాళికా విభాగంలోని అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. ఈ సమీక్షకు పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లతతో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. టౌన్ ప్లానింగ్‌లో రాష్ట్రస్థాయి నుంచి కిందిస్థాయి వరకూ ఉన్న అధికారులు, ఉద్యోగులు గురించి పూర్తి సమాచారం అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణాలకు అనుమతులను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఎన్ని అంతస్తుల భవనం అయినా ఆన్‌లైన్‌లో అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

### అక్రమాలపై ప్రాథమిక నివేదిక అందింది

టౌన్ ప్లానింగ్ విభాగంలో 2014-2019 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పుడు ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని తెలిపారు. కానీ గత ఐదేళ్లలో పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. విశాఖపట్నం, తణుకు, గుంటూరు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో భారీగా అక్రమాలు జరిగాయని మంత్రి చెప్పారు. తణుకులో జరిగిన అక్రమాలపై వేసిన అధికారుల కమిటీ ప్రాథమిక నివేదిక అందినదన్న మంత్రి.. నివేదికపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని చెప్పారు. తణుకులో 29 బాండ్లు జారీ చేస్తే అన్నీ అక్రమమే అని తేలిందన్నారు. బాండ్ల జారీలో ఎకరాల ప్రకారం విలువ కట్టాల్సి ఉన్నప్పటికీ చదరపు గజాల

- గత ప్రభుత్వ అక్రమాలపై ప్రాథమిక నివేదిక అందింది
- నివేదికను పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తున్నాం
- నాలుగు పట్టణాల్లో వందల కోట్ల అవినీతి జరిగింది
- చదరపు గజానికి ఉన్నదానికంటే అధికంగా లెక్కకట్టారు
- అక్రమాలపై సీఎంతో చర్చించి కమిటీలు వేసి నిర్ణయం
- టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతతో పనిచేయాలి
- 15 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో భవనాలకు అనుమతులు
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా పనిచేయాలి
- రాజధాని రైతులకు త్వరలోనే కౌలు నిధులు చెల్లిస్తాం
- కేంద్ర నిధులతో అమరావతి పనులు వేగవంతం చేస్తాం
- పనులు ఎలా మొదలు పెట్టాలన్న దానిపై సాంకేతిక కమిటీ
- మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ



ప్రకారం భూమి విలువ కట్టి అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. ఒక చదరపు గజానికి రూ.4500 ఉండగా రూ.22,000లుగా లెక్క కట్టినట్లు చెప్పారు. అంటే 1:200 ఇవ్వడానికి బదులు 1:400గా ఇచ్చారని వివరించారు. స్థలం కోల్పోతున్న సమీపంలో ధర కంటే ఎక్కడో 1.4 కిమీ దూరంలో ఉన్న భూమి విలువను పరిగణనలోకి తీసుకుని బాండ్లను జారీ చేయడం అనేది ఒక పెద్ద స్కామ్ అని తెలిపారు. తణుకులో బాండ్ల జారీలో అక్రమాలకు పాల్పడ్డ ముగ్గురు అధికారులను సస్పెండ్ చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఎక్కడైతే బాండ్ల జారీలో అక్రమాలు జరిగాయో అలాంటి చోట్ల ఇచ్చిన బాండ్లను నిలిపి వేసినట్లు చెప్పారు. కోర్టుకు వెళ్లిన 300మంది బాండ్లను మార్చుకున్నారని, గత ప్రభుత్వంలో పాలన సున్నా అనేది బాండ్ల జారీ ద్వారా నిరూపితమైంద న్నారు. అధికారులు నిబంధనల ప్రకారం పనిచేయా లని సూచించారు.

### తిరుపతి, గుంటూరు, విశాఖలో అవినీతి

ఇక తిరుపతిలో కూడా రెండు టీడీఆర్ బాండ్లలో చదరపు గజం విలువ రూ.40,000 గా అధిక ధర చూపించడం, గుంటూరులో కూడా చదరపు గజం విలువ రూ.9000 ఉండాల్సింది రూ.20000 చూపించి బాండ్లు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు. విశాఖపట్నం లో గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయకుండా నోటరీ అప్రూవల్‌తో బాండ్లు జారీ చేసి అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. మొత్తంగా వందల కోట్ల అక్రమాలు జరిగాయని స్పష్టం చేశారు.

### రాజకీయ నాయకులు చెప్పినా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

టీడీఆర్ బాండ్ల జారీలో రాజకీయ నాయకులు చెప్పినా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో బదిలీ చేస్తారనే భయంతో అధికారులు పనిచేసినట్లు చెప్పారు.టీడీఆర్ బాండ్ల జారీ అక్రమాల్లో నాయకులదే మొదటి తప్పు అని తెలిపారు. టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలపై సీఎంతో చర్చించి అవసరమైతే మరికొన్ని కమిటీలువేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎన్ని అంతస్తుల భవనం నిర్మాణం అయినా అనుమతులను ఆన్ లైన్‌లోనే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లోగా దరఖాస్తు పరిశీలించి ఎక్కడైనా సమస్య ఉంటే మరోసారి అర్జీదారు నికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు అయినా మంచి పేరు అయినా తీసుకురావడంలో టౌన్ ప్లానింగ్ కీలక మైందని,అందుకే ఈ విషయంలో ముఖ్యమంత్రి తనకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వివరించారు.

### రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

సీఎం చంద్రబాబు అడగ్గానే భూములిచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. రైతుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, త్వరలోనే రైతులకు కౌలు నిధులు విడుదల చేస్తామని వివరించారు. ఏ రైతునూ ఇబ్బంది పెట్టేది లేదని, గత ఐదేళ్లలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు.

### కేంద్ర నిధులతో అమరావతి పనులు వేగవంతం

కేంద్రం ప్రకటించిన 15 వేల కోట్ల నిధులతో అమరావతి వేగంగా ముందుకెళుతుందని మంత్రి నారాయణ చెప్పారు. అయితే జైకా వంటి సంస్థల ద్వారా నిధులు ఇస్తున్నా రని తెలిపారు. ఎలాగైనా అమరావతి పనులు వేగంగా జరుగుతాయని చెప్పారు. అమరా వతిలో నిర్మాణాల పటిష్టత అధ్యయనానికి ఐఐటీ చెన్నై, ఐఐటీ హైదరాబాద్ సంస్థలను ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు పనులు ఎలా మొదలు పెట్టాలని దానిపై సాంకేతిక కమిటీ వేసినట్లు వివరించారు.

---

## మీకో దండం..
## వదిలేయండి!

- జగన్‌రెడ్డికి సొంత ఎమ్మెల్సీల ఝలక్
- ఢిల్లీ ఫేక్ దీక్షకు దూరం దూరం
- నేరాలు, ఘోరాలు చేసి దొంగ దీక్షలా?
- ప్రజలు ఛీకొడుతున్నారన్న అభిప్రాయం
- వెళితే తమ గౌరవం పోతుందన్న భావన
- బాయ్‌కాట్ ఆదేశాలు పట్టించుకోని వైనం
- మండలికి హాజరై షాకిచ్చిన ఆ ఇద్దరు

గుంటూరు(చైతన్యరథం): ఐదేళ్ల తమ ప్రభుత్వంలో విధ్వంసకాండ, నరమేధంతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి పాలన చూసి ప్రజలు ఛీకొట్టడం పక్కన పెడితే...సొంత పార్టీ నాయకులే అసహ్యించుకునే దుస్థితి. ఫేక్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలకు మద్దతు పలికితే తమకు గౌరవం పోతుందన్న అభిప్రాయం వారిలో నెలకొంది. ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి మార్చుకోకుండా తన మనుగడ కోసం.. చేసిన నేరాలు, ఘోరాలను కప్పిపుచ్చుకుంటూ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని పాలక పక్షంపై బురద జల్లేందుకు ఢిల్లీలో జగన్‌రెడ్డి ఫేక్ దీక్షకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ముందుగా అనుకున్న ప్రకారమే కూటమి ప్రభుత్వమే టార్గెట్‌గా అబద్ధాలు వెదజల్లుతూ దాడులు, హత్యలు జరుగుతున్నాయని దుష్ప్రచారానికి పూనుకున్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్వల్ప వ్యవధిలోనే 36 రాజకీయ హత్యలు జరిగాయని ఒక తప్పుడు ఆరోపణతో గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి ఎమ్మెల్యేలు, కొందరు ఎమ్మెల్సీలతో కలిసి ఢిల్లీలో నిరసన దీక్షకు మంగళవారమే ఢిల్లీకి వెళ్లిపోయారు. అయితే ఇదే సమయంలో ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, వంకా రవీంద్ర మాత్రం జగన్‌తో ఢిల్లీ వెళ్లకుండా ఝలక్ ఇచ్చారు. అంతే కాకుండా అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల బాయ్‌కాట్‌కు పిలుపునిచ్చినా వారు మా త్రం పట్టించుకోకుండా మండలికి హాజరుకావడం ఆ పార్టీలోనే కాకుండా ప్రజల్లోనూ చర్చ కు దారితీసింది. సొంత పార్టీ నేతలే జగన్ ఆదేశాలను లెక్కచేయకపోవడంతో ఆ పార్టీ నేతలు చెవులు కొరుక్కుంటున్నారు.

---

# జగన్ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

- పోలవరం ప్రాజెక్టును 20 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారు
- కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యంతో మళ్లీ మంచిరోజులు
- చంద్రబాబు కృషితోనే రాష్ట్రానికి నిధుల కేటాయింపు
- శాసనమండలిలో మంత్రి నిమ్మల రామానాయుడు




అమరావతి(చైతన్యరథం): జగన్ ప్రభుత్వ ఐదేళ్లలో ఒక్క పోలవరం ప్రాజెక్టే కాదు రాష్ట్రంలో మొత్తం ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా విధ్వంసానికి గురైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం శాసన మండలి సమావేశంలో ఇరిగేషన్, పోలవరం ప్రాజెక్టు అంశాల గురించి పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. జగన్ ఇరిగేషన్ శాఖను ఏనాడు పట్టించుకోలేద న్నారు. బడ్జెట్ లో కేటాయింపులు ఎక్కువగా ఉన్నప్పటికీ నిధులు ఖర్చు పెట్టడంలో పూర్తి అలసత్వం ప్రదర్శించి మోసగించారని తెలిపారు.

### టీడీపీ హయాంలో బడ్జెట్ తక్కువ ఉన్నా ఎక్కువ నిధులు

2014-2019 టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర బడ్జెట్ రూ.7,08,623 లక్షల కోట్లు ఉన్నప్ప టికీ ఇరిగేషన్‌కు రూ.51,802 కోట్లు కేటాయించి రూ.44,448 కోట్లు ఖర్చు పెట్టడం జరి గిందన్నారు. అదే 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ రూ.12,18,000 లక్షల కోట్లు ఉన్నప్పటికీ ఇరిగేషన్‌కు రూ.46,374 కోట్లు కేటాయించి రూ.19,220 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో బడ్జెట్ తక్కువగా ఉన్నప్పటికీ ఇరిగేషన్‌కు ఎక్కువ గా కేటాయించి 86 శాతం ఖర్చు పెట్టగా వైసీపీ ప్రభుత్వంలో బడ్జెట్ ఎక్కువగా ఉన్నప్పటికీ తక్కువ గా కేటాయించి 41శాతం మాత్రమే ఖర్చు పెట్టా రని రికార్డులను బట్టి తెలుస్తుందని తెలిపారు. దీనిని బట్టి జగన్‌కు వ్యవసాయం, రైతుల పట్ల నిర్లక్ష్యం, బాగా మోసం కనిపిస్తుందన్నారు.

### పోలవరం నిధులు మళ్లించి వైసీపీ నిర్లక్ష్యం

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 2014-2019లో టీడీపీ ప్రభుత్వంలో ప్రతి సోమవారం పోలవరం పేజీగా మార్చుకుని 36సార్లు చంద్ర బాబు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంజనీరింగ్ అధికార యంత్రాంగాన్ని పరిగెత్తించగా 72శాతం పనులు జరిగాయని తెలిపారు. డయా ఫ్రమ్‌వాల్, స్పిల్ వే వంటివి నిర్మాణ పనులు పూర్తయ్యాయని వివరించారు.

2019-2024లో వైసీపీ ప్రభుత్వం లో రెండు శాతం పురోగతి సాధించామని చూపి స్తున్నా ఇరవై ముప్పై శాతం పనులు వెనక్కి వెళ్లా యన్నారు. ముఖ్యంగా జరిగిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు నిర్లక్ష్యంతో విధ్వంసానికి గుర య్యాయన్నారు. వీటికి సంబంధించిన నిధులను మళ్లించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పోల వరం ప్రాజెక్టుకు రూ.11,762 కోట్లు ఖర్చు పెట్టగా కేంద్రం నుంచి రూ.6764కోట్లు వచ్చింద న్నారు. మిగిలిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం నుంచి రూ.8382 కోట్లు రాగా రూ.4167 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందన్నారు. మిగిలిన డబ్బులు ప్రాజెక్టుకు వెచ్చించకుండా మళ్లించినట్లు తెలిపారు.

### పోలవరానికి మళ్లీ మంచిరోజులు

టీడీపీ ప్రభుత్వంలో పూర్తయిన డయాఫ్రం వాల్ జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పూర్తిగా పాడ యిందన్నారు.దీన్ని మళ్లీ నిర్మించాలంటే రూ.990 కోట్లు ఖర్చవుతుందన్నారు. 2019 -2024లో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 20 శాతం వెనక్కి వెళ్లిందని స్వయంగా హైదరాబాద్ ఐఐటీ తెలిపిందన్నారు. అర్ధాంతరంగా ఏజెన్సీలను ఏకపక్షంగా రద్దు చేయడం, అనుభవ జ్ఞులైన అధికారులను బదిలీ చేయడం, 13 నెలలు గాలిలో వదిలేయడం వల్లనే ప్రాజెక్టు నష్టపోయిందని నిపుణులు చెప్పారన్నారు. పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఇచ్చిన ప్రాధాన్యతను బట్టి తెలుస్తుందని అందుకు చంద్రబాబు కృషి ఫలితమే అన్నారు. ఆయన అధికారం చేపట్టిన నెలరోజుల్లో రెండుసార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిసారని అందువల్లనే రాష్ట్ర రాజధానికి రూ.15 వేల కోట్లు కేటాయింపుతో పాటు పోలవరం ప్రాజెక్టు పూర్తి బాధ్యత కేంద్రానిదేనని పార్లమెంటు సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారని వివరించారు.

కేంద్ర సహకారంతో పోలవరాన్ని చంద్రబాబు పూర్తి చేసే లక్ష్యంతో ఉన్నారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.

చైతన్యరథం

# ఎన్టీఆర్ చరిత్రకారుడు... జగన్ చరిత్రహీనుడు

❑ అసెంబ్లీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ తూర్పు (చైతన్యరథం): పేద ప్రజలకు వైద్య విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో నందమూరి తారక రామారావు విజయవాడలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి చరిత్రలో నిలిచారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. అలాంటి ఉన్నతమైన ఆలోచనతో ఎన్టీఆర్ చరిత్రకారుడిగా నిలిస్తే, యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును తీసేసి చరిత్ర హీనుడుగా జగన్ చరిత్రలో నిలిచాడని అన్నారు.

ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లుపై అసెంబ్లీలో జరిగిన చర్చలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి అదే పేరు మళ్లీ పెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నందమూరి తారక రామారావు మహానుభావుడని ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను కూడా ఎమ్మెల్యేగా పనిచేయడం మహాభాగ్యంగా భావిస్తున్నానన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని, మెరుగైన ఆరోగ్య సంరక్షణ కలిగించాలని ఎన్టీఆర్ ఆలోచన చేసి అలాంటి యూనివర్శిటీని విజయవాడలో ఏర్పాటు చేశారన్నారు. విజయవాడను విద్యలవాడగా మార్చిన సిద్ధార్థ విద్యాసంస్థలకు చెందిన సుమారు 57 ఎకరాల విలువైన భూములను సైతం ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగా ఆ విద్యాసంస్థల వారు ఉచితంగా ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. అలాంటి ఎన్టీఆర్ వైద్య యూనివర్శిటీ పేరును వైఎస్.జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చి 2022వ సంవత్సరంలో వైఎస్సార్ యూనివర్శిటీగా పేరును మార్చారన్నారు. దేశంలో ఒక వైద్య విశ్వవిద్యాలయం పెట్టాలనే ఆలోచన ఎన్టీఆర్‌కు మాత్రమే వచ్చిందన్నారు. తర్వాతే మిగిలిన రాష్ట్రాలు వైద్య విశ్వలయాలు ప్రారంభించారన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ వైద్య విద్యాలయం పేరుకు ముందుగా డాక్టర్ అని చేర్చి ఎన్టీఆర్ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేశారన్నారు. కాని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వైఎస్సార్ వైద్యుడు కాబట్టి ఈ యూనివర్శిటీకి వైఎస్సార్ పేరును పెడుతున్నామంటూ ఎన్టీఆర్ పేరు తొలగించడంతో జగన్ చరిత్రహీనుడుగా మారారన్నారు. ఆ సమయంలో ఎన్టీఆర్ పేరు తొలగించడం గొప్పవ్యక్తులను అవమానించడమేనని జగన్ సొంత చెల్లికూడా చెప్పినా జగన్ తీరు మార్చుకోలేదన్నారు. వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్శిటీ పేరును



మార్చాలని ఎన్నడూ తెలుగుదేశం ప్రభుత్వం ఆలోచన చేయలేదన్నారు. చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఇతర పార్టీలకు చెందినవారైన ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రుల పేరులను ఎన్నో ప్రాజెక్టులకు పెట్టారన్నారు. వైఎస్సార్ పేరుతో ఉన్న వాటికి ఆ పేరును తొలగించాలనే ఆలోచన కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి రాలేదన్నారు. మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరావు, కాసు బ్రహ్మానందరెడ్డి ఇలా ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రుల పేరును ప్రాజెక్టులను చంద్రబాబు నాయుడు పెట్టి వాటిని ప్రారంభించారన్నారు.

ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆ సమయంలో ఎంతో మంది 70, 80 సంవత్సరాల వయస్సులో ఉన్న వారు, మేధావులు, ఎన్టీఆర్ అభిమానులు, విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, యువజన సంఘాలసభ్యులు పెద్దలు స్వచ్ఛందంగా వచ్చి ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో వారందరిపై వైఎస్సార్సీపీ ప్రభుత్వం పోలీస్ కేసులు నమోదు చేసిందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. వారంతా ఇప్పటికి కూడా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంగా పేరును మార్చాం కాబట్టి దానికోసం పోరాడిన వారిపై పెట్టిన కేసులను కూడా కొట్టివేసేందుకు ఆలోచనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కోరారు. ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం తన నియోజకవర్గంలో ఉందని, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంగా పేరు పెట్టినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి సత్యకుమార్ కు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం అక్రమాలు నిగ్గు తేల్చాలి, దోచిన సొమ్ము రికవరీ చేయాలి

- కుంభకోణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి
- అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖ శ్వేతపత్రంపై చర్చలో మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై పూర్తిస్థాయిలో నిగ్గు తేల్చాలని, నిందితుల నుంచి దోచిన సొమ్మంతా రికవరీ చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. వేలాదిమంది ప్రాణాలు తీసి, లక్షలమంది ప్రజల ఆరోగ్యాలు గుల్ల చేసి, కుటుంబాల్ని రోడ్డున పడేసిన జే-బ్రాండ్ మద్యం కుంభకోణంపై లోతైన విచారణ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారం చేతుల్లో ఉంది కదా అని నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన దుర్మార్గులు ఎవర్నీ వదిలపెట్ట కూడదన్నారు. రాష్ట్ర అబ్కారీ శాఖపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఈ మేరకు శాసనసభలో చర్చలో భాగంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడారు... ఏ కంపెనీలకు జగన్ ప్రభుత్వం దోచి పెట్టిందో ... ఆ దోచిన మొత్తాన్ని సదరు సంస్థల నుంచి తప్పనిసరిగా రికవరీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలా రికవరీ చేసిన సొమ్మును ప్రజోపయోగాలకి ఖర్చు పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. అయిదేళ్ల పాటు ఎలాంటి హద్దు అదుపు లేకుండా వేలకోట్ల రూపాయల విలువైన అనధికారిక మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ జరిపితేనే ప్రజలకు అన్ని విషయాలు తెలిపే అవకాశం వస్తుంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తన ప్రసంగం మొదలు పెట్టిన జీవీ శ్వేతపత్రాల విడుదల వల్ల గత ప్రభుత్వంలో జరిగిన లోటుపాట్లు, అవకతవకలపై రాష్ట్ర ప్రజలకు చాలా స్పష్టమైన అవగాహన వచ్చిందన్నారు. మరీ ముఖ్యంగా జే-బ్రాండ్ నాసిరకం మద్యం వల్ల 35 సంవత్సరాల వయసున్న యువకుడు చనిపోవడం తాను ప్రత్యక్షంగా చూశానని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ బ్రాండ్లు తాగితే ప్రాణాలకు కూడా ప్రమాదమని చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఆ విషపూరిత మద్యం మొత్తం జగన్‌రెడ్డి బినామీ కంపెనీ లే సరఫరా చేశాయన్నారు జీవీ. అలా క్విడ్ ప్రో కో పద్ధతిలో దోచుకున్నారని, ప్రభుత్వఖజానాకు చేరాల్సిన సొమ్మును పెద్దఎత్తున లూటీ చేశారని



ఆరోపించారు. అందుకే అక్రమార్కుల నుంచి రికవరీతో పాటు నాసిరకం మద్యం విక్రయించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం విచ్చలవిడిగా బెల్టుషాపులు పెట్టించి ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా చాలా నష్టం చేకూర్చారన్నారు. అనధికారికంగా కూడా పెద్దఎత్తున విక్రయాలు జరిగాయన్నారు. వీటన్నింటిపై ప్రత్యేక విచారణ జరిపి ఎన్ని కోట్ల మేర వ్యాపారం జరిగింది, ఎంతెంత దోచుకున్నారు అనేది విచారణ జరిపి వాటన్నింటినీ కూడా రికవరీ చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు.

# ఢిల్లీలో జగన్‌రెడ్డి దొంగ డ్రామాలు అట్టర్ ఫ్లాప్

- మండిపడ్డ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజల దృష్టిని మళ్లించడానికి దేశ రాజధాని దిల్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడిన డ్రామాలు, చేసిన దొంగ ధర్నా అట్టర్ ఫ్లాప్ అయ్యాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లు చేసిన చేసిన హత్యలు, దారుణాల రక్తపు మరకల్ని అంత త్వరగా తుడిచేసుకోవడం కూడా సాధ్యం కాదని ఈ పరిణామాలు అతడికి అర్థం అయ్యేలా చేశాయని, జగన్ రెడ్డి దిల్లీ ధర్నాను కనీసం పట్టించుకున్న వారు ఎవరు లేరని చురకలు వేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఏదో జరిగిపోతోందంటూ దిల్లీలో జగన్ బుధవారం చేసిన ధర్నాపై ఒక ప్రత్యేక పత్రికా ప్రకటనను విడుదల చేశారు ప్రత్తిపాటి. తన అయిదేళ్ల రాక్షస పాలనలో ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుకున్న వ్యక్తి ప్రభుత్వం మారిన నెల వ్యవధిలోనే ఇలా పెడ బొబ్బలు పెడుతుండడం, ఢిల్లీలో ధర్నాలకు దిగడం అంతా నాటకంగానే కనిపిస్తోందని తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు మొన్నటి ఎన్నికల్లో ఓటమి వరకు ఎంతమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఉసురు పోసుకున్నారో మరిచిపోయారా అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు ప్రత్తిపాటి. డా.సుధాకర్ నుంచి అమర్నాథ్ గౌడ్ వరకు వందల ప్రాణాలు తీసిన నీచ చరిత్ర దాచిపెట్టి దొంగధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే రోజులు పోయాయని గుర్తుంచుకోవాలన్నారు.

అసెంబ్లీకి రావడానికి ముఖం చెల్లకపోతే, శ్వేతపత్రాల రూపంలో బయటపడుతున్న అయిదేళ్ల అక్రమాలపై సమాధానం చెప్పలేకపోతే ఆ మాటే నేరుగా ఒప్పుకోవచ్చుగా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. అలానే, శవరాజకీయాలే ఊపిరిగా పార్టీని నడిపే జగన్‌కు శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతికహక్కే లేదన్నారు. ఒక్క ఛాన్స్ అన్న మాటను నమ్మి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుని కన్ను మిన్ను కానకుండా ప్రవర్తించారని, దానికి విసుగు చెందే అదే ప్రజలు కనీసం ప్రతిపక్షనేత స్థానం కూడా ఇవ్వకుండా తిరస్కరించినా బుద్ధి మారకుంటే ఎలా అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. అతడి అబద్ధాలను, తప్పుడు ప్రచారాలను రాష్ట్రంలో ప్రజలు నమ్మడం మానేశారు.. ముఖం మీదే ఛీకొడుతున్నారు కాబట్టే జగన్ తన డ్రామాలను దిల్లీకి మార్చారని మండిపడ్డారు ప్రత్తిపాటి. ఇంటిల్లిపాదిని చంపి... జడ్జి ముందు తల్లీతండ్రి లేని అనాథయ్య కనికరించండని ఏడ్చేరకం జగన్ రెడ్డి అని, ఇకపై అతడు ఇలాంటి ఎన్ని డ్రామాలు వేసినా, ఎన్ని ధర్నాలు దిగినా ఎవరూ నమ్మే పరిస్థితే లేదన్నారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసి, ఇంతగా విశ్వసనీయత పోగొట్టుకు న్న ఏకైక వ్యక్తి బహుశా జగన్ ఒక్కడే అయి ఉంటాడన్నారు ప్రత్తిపాటి పుల్లారావు.

# వైసీపీ హయాంలో స్మశాన వాటికల నిర్వహణ కూడా గాడి తప్పింది

- ఇందుకు ధర్మవరంలోని హిందూ స్మశాన వాటికనే నిదర్శనం
- ఇక్కడ వర్షపు నీటి సమస్యను పరిష్కరించి.. అభివృద్ధి చేస్తాం
- మంత్రి సత్యకుమార్ తో మాట్లాడి హిందూ స్మశానవాటికకు స్థలం కేటాయిస్తాం
- హిందూ స్మశాన వాటిక పరిశీలన సందర్భంగా పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు



ధర్మవరం (చైతన్యరథం): వైసీపీ హయాంలో పరిపాలనగాడి తప్పడమే కాకుండా.. స్మశాన వాటికల నిర్వహణ కూడా సరిగా చేయలేకపోయారని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇందుకు ధర్మవరం హిందూ స్మశాన వాటికనే నిదర్శనమన్నారు. బుధవారం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి హిందూ స్మశానవాటికను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను చూసి పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉందేంటని అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే.. స్మశాన వాటిక లోకి వస్తున్న వర్షపు నీరు చేరుతుండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. వెంటనే ఈ వర్షపు నీటిని లింక్ డ్రైనేజ్ ద్వారా కనెక్ట్ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుత్తేదారుడుకు ఇచ్చిన బర్నింగ్ మిషన్ పనులు అర్ధాంతంగా నిలిపివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బ్రతికున్న మనుషులకే ఎలాగో విలువ ఇవ్వలేదని.. ఇక చనిపోతే కనీసం వారిని పూడ్చేందుకు కూడా సరైన వసతులు లేకుండా చేశారన్నారు. త్వరలోనే ఈ స్మశాన వాటికలో సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేస్తామన్నారు. స్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో చెట్లునాటి పార్కు తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ స్థలం చాలా తక్కువగా ఉందని.. అందుకే మంత్రి సత్య కుమార్ తో మాట్లాడి హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా కృషి చేస్తామన్నారు.

